18వ వసంతంలోకి ...

# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 31 మే 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 218

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ పంచమి రా.12.40, పుష్యమి రా.1.35 వర్జ్యం ఉ.9.42 నుంచి 11.17 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.37 నుంచి 7.18 వరకు

## శత్రువు ఎక్కడున్నా
# వదిలేది లేదు



● ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తాం ● వేడుకున్న శత్రువు ఎలాంటి భ్రమల్లో ఉండకూడదు ● సరళంగా చెబితే, శత్రువు ఎక్కడికైనా భయపడి పారిపోతారు ● ఎక్కడికైనా దూసుకు వెళ్తున్న ఉగ్రవాదాన్ని మట్టు పెడతాం ● చున్నిగంజ్ నుండి కాన్పూర్ సెంట్రల్ వరకు కొత్త భూగర్భ కా మెట్రో ప్రారంభం ● ఎలివేటెడ్ రైల్ కారిడార్ నిర్మాణం కోసం 1,000 కోట్లు పెట్టుబడి ● వ్యాపారాలను ప్రారంభించాలనుకునే యువ వ్యవస్థాపకులకు ప్రోత్సాహం ● ఉత్తర ప్రదేశ్ కాన్పూర్‌లో జరిగిన సభలో ప్రధానమంత్రి మోడీ

వివరాలు-6లో

## పరిక్షించండి.. ఆ తర్వాతే
# పెట్టుబడులు పెట్టండి

● ఢిల్లీ సీఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామిక వేత్తలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం ● రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించిన ఏపీ సీఎం ● అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపు ● 2026 జనవరికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ సిద్ధమని ప్రకటన ● సీఎం సమాధానాలపై పారిశ్రామిక వేత్తల హర్షం.. స్టాండింగ్ ఓవేషన్‌తో గౌరవించిన సీఐఐ ప్లీనరీ




2 లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఢిల్లీ వేదికగా జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఆర్థికాభివృద్ధి - సుస్థిరత - ఆంధ్రప్రదేశ్ బ్లూప్రింట్ అనే అంశంపై సీఐఐ స్పెషల్ ప్లీనరీ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇదే సందర్భంలో పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో ఉన్న పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు.. రూపొందించిన విధానాలను సీఎం వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ -2047లో పారిశ్రామిక భాగస్వామ్యాన్ని కోరుతున్నట్టు ఆయన విజ్ఞప్తి చేశారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● ఆటో, మెటల్, ఐటీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి ● 182 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్ ● 82 పాయింట్లు నష్టపోయిన నిఫ్టీ

## ఇజ్రాయెల్ తన వైఖరి మార్చుకోవాలి



ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ హెచ్చరిక

ఇజ్రాయెల్‌పై మిత్ర దేశం ఫ్రాన్స్ స్వరం మారింది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ గళం విప్పారు. గాజా పట్ల ఇజ్రాయెల్ తన వైఖరి మార్చుకోవాలని సూచించారు. కచ్చితంగా పాలస్తీనా దేశం ఉండాల్సిందేనని మాక్రాన్ తేల్చి చెప్పారు.

వివరాలు-6లో

# పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!

● ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బ అలాంటిది ● కోలుకోవటానికి ఏళ్లు పట్టే అవకాశం ● పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో ఆ దేశం లేదు ● జమ్మూ కశ్మీర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన ● భద్రతా దళాల ప్రశంసలు - దాడులలో నష్టపోయిన కుటుంబాలకు పరామర్శ



వివరాలు-6లో

## దేశ రాజధానిలో వేగంగా విస్తరిస్తున్న కరోనా

దేశంలో కరోనా వేగం క్రమంగా పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. కోవిడ్ సోకిన వారి సంఖ్య 1000 దాటింది. రాజధాని ఢిల్లీ, ఉత్తర్రపదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్, కర్ణాటక, కేరళ సహా అనేక రాష్ట్రాల్లో కేసులు నమోదవుతున్నాయి.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఉద్యోగులు అలసత్వం వీడాలి



7 లో

● ఎస్ఎల్‌బీసీ ప్రమాదం దురదృష్టకరం ● అత్యాధునిక టెక్నాలజీతో త్వరలో పనులు ప్రారంభిస్తాం ● మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

ఉద్యోగులు అలసత్వం లేకుండా పనిచేయాలని.. పాలనలో గాడితప్పితే సహించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో అధికంగా వరి ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని ప్రకటించారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని స్పష్టంచేశారు. శుక్రవారం సూర్యాపేటలో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు.

## బుడమేరు వరదకు శాశ్వత
# నివారణగా సిసి వాల్



3 లో

● పనులు నత్తనడక సాగడంపై మంత్రి నిమ్మల సీరియస్ ● ఏజెన్సీకి నోటీసులు జారీ ● సిసి వాల్ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

## విజయనగరంలోని ఆధ్యాత్మిక
# కేంద్రంలో యోగాంధ్ర



2 లో

● రామధనుస్సు ఆకృతిలో 1500 మంది యోగాసనాలు ప్రదర్శన ● పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జే.సీ. సేతుమాధవన్ ● యోగపై అందరిలో అవగాహన కల్పించేందుకే యోగాంధ్ర ● మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## ప్రజల కోసమే
# ప్రజా ప్రభుత్వం

● ఒక ఆదివాసి బిడ్డగా నాకు ఆకలి బాధ తెలుసు ● అందుకే ఎక్కడ ఫుడ్ గ్యాప్స్ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం ● తెలంగాణలో విద్య, వైద్యం, పౌష్టికాహారం కోసం కృషి చేస్తున్న సర్కార్ ● క్షేత్రస్థాయి అధ్యయనాల వల్ల ప్రభుత్వ విధానాల్లో లోటుపాట్లు ఉంటే సవరించు కోవచ్చు ● మంత్రి సీతక్క



7 లో

తెలంగాణలో ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి, డా.ధనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు.

## అంతా ఇంతే!



అరెస్ట్ చూపిస్తామని అస్సలు ఊహించలేదు సార్

## రైతులు బాగుంటే
# దేశం బాగుంటుంది

● ఆయిల్ పాం సాగుపై రైతులు దృష్టి సారించాలి ● మంత్రి తుమ్మల కూడా ఆయిల్ పాం సాగు చేస్తున్నారు ● మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు వేయాలి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



7 లో

## ప్రభుత్వ కార్యాలయాల్లో
# కుర్చీలు వెలవెల

● నిరుద్యోగాన్ని నిర్మూలించి, ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయాలి ● రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కొత్త కార్యాలయాల ఏర్పాటు ● కొత్త జిల్లాలకు - ఇతర ఆఫీసులకు అదనపు పోస్టులు సృష్టించి కొత్త నోటిఫికేషన్లు వేయాలి ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు రోజు రోజుకు పెరిగిపోతున్నారని, ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించారు.



7 లో

## అమెరికా ఆదాయానికి
# భారీగా కోత!

● ట్రంప్ సర్కార్ తీసుకుంటున్న చర్యలే కారణం ● ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే వీసా కట్ ● క్లాసులకు బంక్ కొడితే వీసా కట్ ● హార్వర్డ్ యూనివర్సిటీతో పాటు ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో విదేశీ విద్యార్థులపై 15 శాతం పరిమితి



వివరాలు-6లో



# యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

అమరావతి, మే 30: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ నెల 21 నుండి నెల రోజుల పాటు నిర్వహించే యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తూ ఈ నెల 21 నుండి జరుగుచున్న యోగాంధ్ర-2025 కార్యక్రమాల ప్రగతిని సమీక్షిస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికై ఈ నెల 21న ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీసుకు వెళ్లేందుకు అధికారులు, ఉద్యోగులు అంతా సమిష్టిగా ముందుకు అడుగులు వేయాలన్నారు. శాఖపట్నం వేదికగా జూన్ 21 న జరుగనున్న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియపర్చే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రజలు అందరూ యోగా అనేది ఒక జీవిత విధానంగా అనుసరించేలా ఈ శిక్షణా కార్యక్రమాలు జరిగే విధంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లు ను ఆదేశించారు. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క థీమ్ తో 26 జిల్లాల్లో 26 థీమ్లతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి జిల్లా కలెక్టర్ అందరికి కమ్యూనికేట్ చేయడం జరిగిందని, ఆ కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలుపరచాలని ఆదేశించారు.

# పరీక్షించండి.. ఆ తర్వాతే
# పెట్టుబడులు పెట్టండి

**● ఢిల్లీ సీఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామిక వేత్తలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం ● రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించిన ఏపీ సీఎం ● అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపు ● 2026 జనవరికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ సిద్ధమని ప్రకటన ● ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తుల తయారీకి పారిశ్రామిక వేత్తలు సిద్ధం కావాలన్న చంద్రబాబు ● సీఎం సమాధానాలపై పారిశ్రామిక వేత్తల హర్షం.. స్టాండింగ్ ఓవేషన్‌తో గౌరవించిన సీఐఐ ప్లీనరీ**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఢిల్లీ వేదికగా జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఆర్థికాభివృద్ధి – సుస్థిరత – ఆంధ్రప్రదేశ్ బ్లూప్రింట్ అనే అంశంపై సీఐఐ స్పెషల్ ప్లీనరీ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇదే సందర్భంలో పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో ఉన్న పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు.. రూపొందించిన విధానాలను సీఎం వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ –2047లో పారిశ్రామిక భాగస్వామ్యాన్ని కోరుతున్నట్టు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రస్తుతం సీబీఎన్ అనే బ్రాండ్ ద్వారా ఏపీకి పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాం. క్రెడిబిలిటి అనేది రాత్రికి రాత్రి వచ్చేది కాదు. ఏపీకి రండి.. పరీక్షించండి.. ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి. 2026 దేశంలోనే మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతిలో ఏర్పాటు అవుతుంది. దీన్ని పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలి. క్వాంటం కంప్యూటింగ్ విస్తృతం అవుతోంది. డ్రోన్స్, ఐఓటీ, సెన్సార్లు ఇలా వివిధ రకాల సాంకేతికతతో రియల్ టైమ్ డేటా అందుబాటులోకి వస్తోంది. ప్రస్తుతం ఈ రంగాల్లో పెట్టుబడిదారులు అవసరం. భవిష్యత్తులో ఈ రంగానికి మంచి డిమాండ్ ఉంది. దీనికి అమరావతి కేంద్రం కానుంది. టీసీఎస్,ఐబీఎం,ఎల్ అండ్ టీ సంస్థలు సంయుక్తంగా అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాయి. ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నదే మా నినాదం. బీపీసీఎల్ రిఫైనరీ రామాయపట్నం వద్ద వస్తోంది. డేటా సెంటర్ , అనలటిక్స్ తో కూడిన క్యాంపస్ విశాఖలో ఏర్పాటు చేయాలని గూగుల్ ను ఆహ్వానించాం. పారిశ్రామిక వేత్తలు ఎవరు వచ్చినా వారికి ఎర్రతివాచీతో ఆహ్వానం పలుకుతాం. ధరఖాస్తు పెట్టినప్పటి నుంచి భూ కేటాయింపు, ఇతర అనుమతులివ్వటం మా బాధ్యత. రికార్డు టైములోనే అన్ని క్లియరెన్సులు ఇస్తామని మీకు హామీ ఇస్తున్నాం. ఏపీలో ఇప్పుడు సౌర,పవన,పంప్డ్ ఎనర్జీ లాంటి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కేంద్రంగా మారుతోంది. పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఈ రంగాల్లో వస్తున్నాయి. రాయలసీమలో కొత్తగా హైటెక్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం. ఐదు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. అమరావతిలో ఫ్యూచర్ లీడర్లను తయారు చేయడం కోసం గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం. అని చంద్రబాబు పారిశ్రామిక వేత్తలకు వివరించారు.

**నాడు.. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రమోట్ చేయడమే నా అజెండా..**

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని ప్రమోట్ చేసిన విషయాలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. దావోస్ లాంటి చోట్లకు వెళ్తే ఓట్లు రావు కొందరు చెప్పారు. ఉమ్మడి ఏపీకి పెట్టుబడులు తేవాలనే లక్ష్యంతో ఓట్ల గురించి పట్టించుకోకుండా నేను ధైర్యం చేసి వెళ్లాను. 1995 నుంచి నిరంతరం దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరు అవుతునే ఉన్నా. ప్రజా జీవితంలో ఉన్న వారు ప్రజల సంపద పెంచడానికి చూడాలి. సంపద పెరిగితేనే ప్రజలకు తిరిగి ఇవ్వగలం, సంపద సృష్టిస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేయగలం. నాడు హైదరాబాదులో సీఐఐ సహకారంతో ఓ గ్రీన్ బిల్డింగ్ ను నిర్మించగలిగాం. సీఐఐ భాగస్వామ్యంతో పెట్టుబడుల సదస్సులు చాలా సార్లు నిర్వహించగలిగాం. హైదరాబాద్ ఇప్పుడు అగ్రస్థానంలో ఉంది. దేశంలోనే అత్యంత ఎక్కువ తలసరి ఆదాయంగా ఉన్న నగరంగా ఉంది ఆదాయం సమకూరుస్తోంది. నేను పరిశ్రమల్ని ప్రోత్సహించే వ్యక్తిని సీఐఐ నుంచి ఒక పరిశ్రమ– పెట్టుబడి వచ్చినా మాకు మంచిదే. 1991లో మనం ఆర్థిక సంస్కరణలు మొదలు పెట్టాం. ఆ సమయంలో తప్పనిసరిగా కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది. ఈ విషయంలో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావును కూడా నేను అభినందిస్తాను. 1990 తర్వాత సమాచార విప్లవం, ఇంటర్నెట్ విప్లవం మొదలైంది. ఏపీలో నాడు తీసుకున్న సంస్కరణల వల్ల ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా ఐటీ నిపుణుల్లో 30 శాతం మంది తెలుగువారే కనిపిస్తారు. సాంకేతికతను అందిపుచ్చుకున్న తెలుగు ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించారు. ఇది నేను అరెస్టైన సమయంలో 80 దేశాల్లో పని చేసే ఐటీ ఉద్యోగులు వీధుల్లోకి వచ్చారు. అప్పుడే తెలుగువారు ఇన్ని దేశాల్లో పని చేస్తున్నారని ప్రపంచానికి తెలిసింది. ఇప్పుడూ అదే పని ఉన్నా.. విభజన ఆంధ్రప్రదేశ్ ను ప్రమోట్ చేస్తున్నా. హైదరాబాదును అభివృద్ధి చేసిన నాకు ఇప్పుడు అమరావతి రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం వచ్చింది. ఓ గ్లోబల్ గ్రీన్ సిటిగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఇందులో పరిశ్రమలు భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం. వచ్చే 22 ఏళ్లకు ఇప్పుడే ప్రణాళికలు చేస్తున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించటమే మా లక్ష్యం. మిడిల్ ఇన్ కమ్ గ్రూప్ కు మాత్రమే పరిమితం కాకూడదు. తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలన్నదే మా విజన్. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించాం.

**ప్రపంచంలో అగ్రభాగాన భారత్..**

ప్రపంచంలో భారత్ ను ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రధాని మోడీ చేసిన కృషిని.. తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు వివరించారు. భారత్ కు చెందిన పారిశ్రామికవేత్తలే ప్రపంచం మొత్తానికి సాంకేతిక సేవలు అందిస్తారనటంలో సందేహం లేదు. మన దేశానికి ప్రధానిగా నరేంద్ర మోదీ ఉండడం అత్యంత సానుకూలమైన అంశం. ప్రస్తుతం 4 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. మరికొన్నేళ్లలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటాం. అప్పుడు మనకు పోటీయే ఉండదు. పాలనలో అత్యుత్తమమైన విధానాలు అవసరం అవుతాయి. మంచి విధానాలు ఉంటే భారత్ ను ఎవరూ చేరుకోలేరు. చైనా, అమెరికా లాంటి దేశాలు పోటీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉత్పత్తుల నాణ్యతపై మనం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సి ఉంది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మన పరిశ్రమలు, ఐటీ ఉత్పత్తులు ఉంటేనే మనం రాణించగలం. గతంలో ఐటీని విస్తృతంగా ప్రోత్సహించాను. కేవలం బీపీఓ రంగానికే పరిమితం కాకుండా ఐటీ ఉత్పత్తులపై దృష్టి పెట్టి ప్రపంచానికి అందించాం. ప్రస్తుతం ఐటీ లేదా, ఇతర మాన్యుఫాక్చరింగ్ ఉత్పత్తుల విషయంలో ప్రపంచ శ్రేణి ప్రమాణాలను అందుకోవటంలో కొంత వెనుకపడి ఉన్నాం. దీన్ని అధిగమిస్తే మనల్ని ఎవరూ అందుకోలేరు. గతంలో ఎంట్రప్రెన్యూర్స్ అంటే ఆంధ్రా ప్రెన్యూర్స్ అనే పేరుంది. ఇప్పుడు భారత్ ప్రజలంటేనే ఎంట్రప్రెన్యూర్ అనే పేరు వచ్చింది.సాంకేతికత పెరిగి వర్చువల్ గా పనిచేసే సంస్కృతికి అలవాటు పడుతున్నాం. గంటల ప్రాతిపదికన కూడా ఆదాయం వచ్చేలా ఉపాధి అవకాశాలు పెరిగాయి. సంపద సృష్టిలో స్టార్టప్ కంపెనీలు కీలకం. దీనికి అనుగుణంగా ఏపీలో విధానాలను రూపొందిస్తున్నాం.భారత్ కు ప్రస్తుతం అత్యుత్తమ సమయం – మోదీ లాంటి మంచి దార్శనిక నేత కూడా మనకున్నారు. రొటీన్ బిజినెస్ లు వద్దు.. థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ, బిజినెస్ గ్లోబల్లీ అనేది మన విధానం కావాలని ఆకాంక్షిస్తున్నా.

**వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ...**

సీఐఐ వార్షిక ప్లీనరీలో ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. జాతీయ స్థాయిలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఏపీలో ఏమేం చర్యలు తీసుకొంటున్నారన్న ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానమిస్తూ.. మనకు నైపుణ్యం ఉన్న మానవ వనరులు చాలా అవసరం ఉంది. దీనికి అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు అవసరం అవుతాయి. నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీలోనూ కొన్ని ఉత్తమ విద్య సంస్థలు వస్తున్నాయి. బిల్ గేట్స్ ఫౌండేషన్ తోనూ ఆరోగ్యం, వ్యవసాయం లాంటి అంశాలపై పనిచేస్తున్నాం. సాంకేతికత ఉంటేనే సరిపోదు దాన్ని క్షేత్రస్థాయిలో అమలు పరిస్తేనే ఫలితాలు వస్తాయన్నది నా విశ్వాసం. అందుకే ఏపీలో అత్యుత్తమ విధానాలను అనుసరిస్తున్నాం, ఏపీలో ఫలితాలు వస్తే దేశమంతా దాన్ని అనుసరించవచ్చు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ లాంటి వారి నుంచి ఆలోచనల్ని తీసుకుని నైపుణ్యాభివృద్ధి చేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టు ను ఏపీలో నిర్మిస్తున్నాం, సముద్రంలోకి వృధాగా పోయే 2 వేల టీఎంసీల నీటి నుంచి 200 టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టు నిర్మిస్తున్నాం. ఇది పూర్తి అయితే రాష్ట్ర సస్యశ్యామలం కావడంతో పాటు.. సంపద అందరికీ అందుతుంది. వంశధార నుంచి పెన్నా వరకూ నదుల్ని కూడా అనుసంధానించాలన్నది మా ప్రయత్నం. అలాగే సర్క్యులర్ ఎకానమీ దిశగానూ ఏపీలో ప్రణాళికలు చేపడుతున్నాం. స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా సుస్థిర ఆర్థిక వ్యవస్థను సాధించాలన్నది మా ప్రయత్నం.ఏపీ ఇప్పటికీ వ్యవసాయ ఆధారిత రాష్ట్రమే జీఎస్డీపీలో 35 శాతం వ్యవసాయం ద్వారానే వస్తోంది. అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్ గా ఉంది . ఈ తరహా ఉత్పత్తులు ఉపాధిని సంపదను సృష్టిస్తాయి. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలతో పాటు పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాలంలో స్మార్ట్ వర్క్ అనేదే కీలకం, నైపుణ్యాలు పెంచుకోవటమే సరైన విధానం. గతంలో ఐటీ విప్లవం వచ్చినప్పుడు కూడా ఉద్యోగాలు పోతాయని అపోహ ఉండేది. పర్యాటక రంగంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నాం, ఎక్కువ సంఖ్యలో హోటళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. వచ్చే ఐదేళ్లలో 50 వేల హోటల్ రూంలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతీ సమయంలోనూ సవాళ్లు, అవకాశాలు ఉంటాయి అందులో అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ఏపీని.. ఏపీలోని యువతను సిద్ధం చేస్తున్నాం. అమరావతిలో పెద్ద ఎత్తున వివిధ నిర్మాణాలు జరగాల్సి ఉంది. నిర్మాణ రంగంతో పని చేయటానికి మేం సిద్ధం. వయబులిటి గ్యాప్ ఫండింగ్ వంటి విధానాల ద్వారా అభివృద్ధి, పీ–4–జీరో పావర్టీ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేలా కృషి చేస్తున్నాం.

సీఎం చంద్రబాబు చేసిన కీలక ప్రసంగానికి.. పారిశ్రామిక వేత్తలు అడిగిన వివిధ ప్రశ్నలకు సీఐఐ వార్షిక సదస్సు స్టాండింగ్ ఓవేషన్ తో గౌరవించింది. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు సంజీవ్ పురి తదితరులు చంద్రబాబును సత్కరించారు.




# గిరిజనుల సమస్య తీరింది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్య మంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభు త్వం గ్రామీణాభి వృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతా లకు మౌలిక సదుపా యాలు కల్పిస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. గిరిజనులను అభివృద్ధికి చేరువ చేస్తున్నామన్నారు. వారి సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ఇటీవల వారికి చేసిన పనుల వివరాలను ఆయన వెల్లడిం చారు. అవి ఇవి అల్లూరి సీతారామరాజు జిల్లా: ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు అల్లూరి జిల్లా లక్కవరం నుంచి చీడిగొండ వరకూ రహదారిని నిర్మించినట్లు పవన్ తెలిపారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు లక్కవరం నుంచి చీడిగొండ వరకూ రూ.87.19 లక్షల వ్యయంతో 1.01కి.మీ. రహదారిని నిర్మించినట్లు ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు, ప్రాంతాలకు రహదారులు నిర్మించాలనే ఉద్దేశ్యంతో కేంద్రం చేపట్టిన పథకంలో భాగంగా ఈ రహదారిని నిర్మించినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం ద్వారా దాదావు 183 మంది గిరిజనులకు రహదారి సమస్య పరిష్కారం అయ్యిందని పవన్ వెల్లడించారు. మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని పవన్ చెప్పారు.

## తిరుమలలో భద్రతపై రాష్ట్ర డీజీపీ,
# టీటీడీ ఈఓ ఉన్నతస్థాయి



అమరావతి, మే 30: దేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తిరుమలలో భద్రతను ఏ విధంగా మరింత బలోపేతం చేయాలన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ డీజీపీ శ్రీ హరిష్ కుమార్ గుప్తా, టీటీడీ ఈవో శ్రీ జె. శ్యామల రావు సమక్షంలో శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉన్నత స్థాయి భద్రత సమావేశం జరిగింది. ఈ సమావేశం ప్రారంభంలో ముందుగా తిరుపతి ఎస్పీ మరియు టీటీడీ ఇన్ ఛార్జ్ సీవీఎస్వో శ్రీ హర్షవర్ధన్ రాజు భద్రతా అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తిరుమలకు ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హోంగార్డు, సివిల్ పోలీసు, టీటీడీ సెక్యూరిటీతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే డిజాస్టర్ మేనేజ్మెంట్ టీమ్ ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. వివిధ సెక్యూరిటీ ఏజెన్సీలకు స్థిరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలని సూచించారు. అలిపిరి వద్ద బహుళ స్థాయి వాహన తనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలసి సెన్సార్ ప్లే సిస్టమ్, ఆధునిక భద్రతా పరికరాలు, సైబర్ భద్రత వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా ఆయన చర్చించారు. అనంతరం టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామల రావు మాట్లాడుతూ, భద్రతపై అనుబంధ ఏజెన్సీలతో ఒక సమన్వయ వ్యవస్థ అవసరమని అభిప్రాయ పడ్డారు. తిరుమలలో సైబర్ భద్రతా వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని పేర్కొన్నారు. విస్తృతస్థాయిలో తిరుమల భద్రతా సమీక్ష నిర్వహించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ శ్రీ మధుసూదన్ రెడ్డి, అడిషనల్ డీజీ ఇంటలిజెన్స్ శ్రీ మహేష్ చంద్ర లడ్డా, అనంతపురం రేంజ్ డీఐజీ డా. షెముషి బాజ్ పాయ్, ఐఎస్ డబ్ల్యూ ఎస్పీ శ్రీ ఆరిఫ్ హఫీజ్, డీఎఫ్ఓ శ్రీ వివేక్ ఆనంద్, అలాగే వివిధ భద్రతా బలగాల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పలు చోట్ల కోవిడ్ కేసులు



అమరావతి, మే 30: గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు చోట్ల కోవిడ్ కేసులు నమోదయ్యాయని, రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ వక్ఫ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సూచించారు. రాష్ట్రంలో కోవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ రాష్ట్ర ప్రజలకు పలు సూచనలు చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేసులు తక్కువగానే ఉన్నా అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని, ముందస్తు జాగ్రత్తలతో మన కుటుంబాలను సమాజాన్ని రక్షించవచ్చు అని తెలిపారు. మనం తీసుకునే చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదం నుంచి రక్షిస్తాయని తెలిపారు. ప్రత్యేకంగా గర్భిణీలు, చిన్నపిల్లలు మధుమేహం, ఊపిరితిత్తుల హృదయ సంబంధిత వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించాలని, చేతులను తరచూ సబ్బుతో కడగాలని, ఎల్లప్పుడూ హ్యాండ్ శానిటైజర్ కలిగి ఉండాలని, దగ్గు జలుబు జ్వరం శ్వాస సంబంధిత ఇబ్బందులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా కోవిడ్ పరీక్ష చేయించుకోవాలని కోరారు. కోవిడ్ పట్ల మన బాధ్యత గల ప్రవర్తనే మన సామాజిక భద్రతకు మార్గం అవుతుందని, ఎవరు భయపడాల్సిన పనిలేదని, అప్రమత్తతతో ఉండటమే గొప్ప ఆయుధం అని తెలిపారు. సమస్యలను ఎదుర్కొనేందుకు టీడీపీ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో తగు జాగ్రత్తలు ఏర్పాట్లు చేసి ఉన్నారని తెలిపారు.

## ఇరవై సూత్రాల అమలుపై
# చైర్మెన్ లంకా దినకర్ సమీక్ష



అమరావతి, మే 30: సమీక్షలో లంకా దినకర్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు మరియు ప్రాజెక్టులకు సంబంధించిన సమాచారాన్ని నీతి ఆయోగ్ సూచించిన దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పం వికసిత్ భారత్ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయం స్వర్ణాంధ్ర సాధన కోసం రాష్ట్ర ప్రణాళిక విభాగం కృషి చేయాలని, వెబ్సైట్లు మరియు డాష్ బోర్డ్ లలో అవసరమైన సమాచార అనుసంధానంకు సంబంధించి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా పని చేసి రాష్ట్ర ప్రగతికి ఫలితాలు రాబట్టాలని అధికారులను కోరారు. సమీక్షలో జిల్లా స్థాయి మరియు మండల స్థాయి స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్లు పూర్తి చేసినట్లు మరియు అసెంబ్లీ నియోజకవర్గం విజన్ తయారు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రణాళిక విభాగం జాయింట్ సెక్రటరీ అనంత్ శంకర్ తెలిపారు. వీటితో పాటు ప్రతి సెక్టార్ (వ్యవసాయం మరియు ఆధారిత , పరిశ్రమలు మరియు మౌలికసదుపాయాలు, సేవారంగం) కు సంబంధించిన విజన్ మరియు అమలుకు సంబంధించిన ప్రణాళికలు తెలిపారు. సమీక్షలో పీ4 సంబంధించి 20% అట్టడుగున పేదరికంతో ఉన్న 30 లక్షల గృహాలను సర్వేలో గుర్తించామని, ఇప్పటి వరకు 58 వేల బంగారు కుటుంబాలను మరియు 53 వేల మార్గదర్శులను గుర్తించినట్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక యంగ్ ప్రొఫెషనల్ ని పరీక్ష మరియు ఇంటర్వ్యూ ద్వారా నియామకం చేయనున్నట్లు ఏపీఎస్డీపీఎస్ ఈడీ అలపర్తి వెంకటేశ్వర రావు తెలిపారు.

# విజయనగరంలోని ఆధ్యాత్మిక కేంద్రంలో యోగాంధ్ర

**● రామధనుస్సు ఆకృతిలో 1500 మంది యోగాసనాలు ప్రదర్శన ● పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జే.సీ. సేతుమాధవన్ ● మన పూర్వీకులు అందించిన గొప్ప ఆస్తి యోగ ● యోగపై అందరిలో అవగాహన కల్పించేందుకే యోగాంధ్ర ● మంత్రి కొండపల్లి శ్రీనివాస్**




విజయనగరం, మే 30 : పర్యాటక ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా జిల్లాలోని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో శుక్రవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ క్షేత్రంలో కొలువుదీరిన రామనారాయణుని పాదాల చెంత రామధనుస్సు ఆకృతిలో రాష్ట్ర మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ సహా సుమారు 1500 మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, పరిసర గ్రామాల ప్రజలు భక్తి ప్రపత్తులతో యోగాసనాలు వేశారు. ఉదయాన్నే ఏడు గంటలకు పెద్ద ఎత్తున ప్రజలు, యోగ పట్ల ఆసక్తి గల వారంతా తెల్లని దుస్తులు ధరించి యోగాంధ్ర కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు ప్రదర్శించారు. ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగ గురువులు డా.ఆరిశెట్టి ఇందుమతి, ఆరి సుందరశివరావులు కార్యక్రమంలో పాల్గొన్న అందరితో సుమారు 45 నిముషాల పాటు పలు యోగసనాలు వేయించారు. యోగాసనాల ప్రదర్శన అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ రామనారాయణ దర్శనాన్ని కల్పించడంతోపాటు తీర్ధ ప్రసాదాలను ఎన్.సి.ఎస్.ట్రస్టు ఆధ్వర్యంలో అందజేశారు.జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జె.సి. సేతుమాధవన్, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పర్యాటక అధికారి కుమారస్వామి, డి.ఎస్.డి.ఓ. వెంకటేశ్వరరావు, డి.ఎం.హెచ్.ఓ. జీవనరాణి, ఆయుష్ అధికారి ఆనందరావు తదితరులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ తదితరులను ఎన్.సి.ఎస్.ట్రస్టు ప్రతినిధులు దుశ్శాలువతో సత్కరించారు. తొలుత యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యోగ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసే ఉద్దేశ్యంతో ఈనెలను యోగ మాసంగా ప్రకటించి అన్ని ప్రాంతాల్లో యోగ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్టు చెప్పారు. యోగ మన పూర్వీకులు మనకు అందించిన గొప్ప ఆస్తి అని పేర్కొంటూ దీనిని సాధన చేయడం ద్వారా మన శరీరాన్ని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంలో శ్రద్ధ తీసుకోవడంలో ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించడం దీని లక్ష్యమని చెప్పారు. జూన్ 21న అంతర్జాతీయ దినోత్సవంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడి విశాఖ వస్తున్నారని ఆరోజున రాష్ట్రమంతటా ప్రతి గ్రామంలో యీ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ప్రపంచానికి యోగ విశిష్టతను తెలియజేసే ఉద్దేశ్యంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలరోజుల యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నాలుగు పర్యాటక ప్రదేశాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నామని మొదటగా రామనారాయణంలో నేడు యోగాసనాల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. జూన్ నెలలో చింతపల్లి బీచ్, రామతీర్థం, తాటిపూడి రిజర్వాయరు తదితర ప్రదేశాల్లోనూ యోగాంధ్రలో భాగంగా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. జూన్ 10వ తేదీన జిల్లాకు చెందిన 5 వేల మంది ఉపాధి పథకం వేతనదారులతో యోగాసనాలు ప్రదర్శించే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ కోసం జీవితంలో యోగను భాగంగా చేసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ సేతుమాధవన్ మాట్లాడుతూ నెలరోజుల యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లాలో 7.8 లక్షల మందిని భాగస్వాములను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో యోగపై వివిధ వర్గాల వారికి పలు అంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్.సి.ఎస్.ట్రస్టు ప్రతినిధులు చంద్రకళ, రామనారాయణం మేనేజర్ శ్రీనివాసరావు, ఆయుష్ జిల్లా అధికారి డా.బి.వరప్రసాద్, యోగాంధ్ర ప్రత్యేక అధికారి ఎం.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి పారదర్శకంగా డిఎస్సీ -2025 పరీక్షకు ఏర్పాట్లు

అమరావతి: రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ టీచర్ల కలలను సాకారం చేయడానికి, ప్రభుత్వపాఠశాలల్లో విద్యాప్రమాణాలను పర్చాలనే సత్సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు బాధ్యతలు చేపట్టిన వెంటనే గత ఏడాది జూన్ 13వతేదీన మెగా డిఎస్సీ ఫైలుపై తొలిసంతకం సంతకం చేశారు. ఆ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 16,347 పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అక్టోబర్ లో టెట్ నిర్వహణ అనంతరం ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శక విధానంలో పకడ్బందీగా మెగా గ్రా-2025 పరీక్షలను 6-6-2025నుంచి ఆన్ లైన్ విధానంలో నిర్వహించడానికి ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. మెగా డిఎస్సీకి సంబంధించిన అభ్యర్థుల నుంచి ప్రధానంగా 5 అభ్యర్థనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. పూర్తిస్థాయి పరిశీలన చేసి అభ్యర్థులకు నష్టం జరగని విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**పరీక్షకు సమయం 90 రోజులు కావాలి**

ప్రభుత్వ స్పందన: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు 13.06.2024న పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డిఎస్సి నియామక ప్రక్రియ ప్రారంభించబడింది, (16,347) పోస్టులకు డిఎస్సి నియామకాలను ప్రారంభించడానికి జి.ఓ.ఎం.ఎస్.నెం.27ను జారీ చేసింది. అంతకు ముందు పరీక్ష ఫిబ్రవరి 2024లో జరిగింది. ఇంకా కొత్తగా ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అవకాశం కల్పించాలని, స్కోర్లను మెరుగుపరచడానికి అభ్యర్థుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుంది. జూలైలో మరో మారు నోటిఫి కేషన్ ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అందుకు సంబంధించి అక్టోబర్ 2024లో పరీక్షలు నిర్వహించబడ్డాయి. ఆ తర్వాత అభ్యర్థుల సౌలభ్యం కోసం మెగా గ్రా సిలబస్‌ను నవంబర్ 2024లో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. తద్వారా అభ్యర్థులకు ప్రిపరేషన్ కోసం ఆరు నెలల కంటే ఎక్కువ సమయం లభించిన ట్లయింది. విద్యా సంవత్సరం జూన్‌లో ప్రారంభమవున్న నేపథ్యంలో మెగా గ్రా పరీక్షకు 90 రోజులు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఇస్తే కొత్తగా నియమితులయ్యే టీచర్లు సంవత్సరం మధ్యలో లేదా తరువాత చేరాల్సి ఉంటుంది. దీని ఫలితంగా విద్యార్థులు దాదావు 4-5 నెలల సిలబస్ కవరేజ్ కోల్పోతారు. ఇది విద్యార్థుల ప్రాథమిక అభ్యాసం, పరీక్ష సంసిద్ధతపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీంతోపాటు నియామకాల్లో జాప్యం జరిగితే మెగా డిఎస్సీకి పోటీపడుతున్న దాదావు 2.45లక్షల మంది అభ్యర్థులపై ప్రభావం పడే అవకాశం ఉంది.

ప్రభుత్వస్పందన: మెగాలో 26 జిల్లాల్లో లక్షలాది మంది అభ్యర్థులు పాల్గొంటారు. పెద్ద ఎత్తున పరీక్షలను నిర్వహించడంలో నిష్పాక్షికత, భద్రత, ప్రామాణీకరణను నిర్ధారిస్తుంది. ఇది పేపర్ లీకేజీలు, మానవ తప్పిదాలను తొలగిస్తుంది. రియల్–టైమ్ డేటా సేకరణ, మూల్యాంకనాన్ని నిర్ధారిస్తుంది. జాతీయ స్థాయి పద్ధతులకు అనుగుణంగా లాజిస్టికల్, ఆపరేషనల్, ఫెయిర్‌నెస్–సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

ప్రభుత్వ స్పందన: గత ఏడేళ్లలో డిఎస్సీ నిర్వహించకపోవడం, వాస్తవిక అసాధారణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంది. ప్రభుత్వం మెగా –2025 ద్వారా ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి ఒసి అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితిని 42 నుంచి 44 సంవత్సరాలకు సడలించింది.



# గద్దర్ అవార్డులపై బాలయ్య, విజయ్‌ల స్పందన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గద్దర్ ఫిల్మ్ అవార్డులపై ప్రముఖ నటులు నందమూరి బాలకృష్ణ, విజయ్ దేవరకొండ స్పందించారు. తమకు వచ్చిన అవార్డులపై వారు ఆనందం వ్యక్తం చేశారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ ఫిల్మ్ అవార్డులను ప్రముఖ సినీ నటుడు, జ్యూరీ చైర్మన్ మురళీ మోహన్ శనివారం ప్రకటించారు. ఏడాదికి మూడు చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను ప్రకటించారు. వీటితో పాటు సినీ రంగానికి సేవలు అందించిన వారికి అదే ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు మురళీమోహన్ తెలిపారు. ఈ అవార్డులలో ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణకు ఎన్టీఆర్ జాతీయ అవార్డు వరించగా.. హీరో విజయ్ దేవరకొండకు కాంతారావు స్మారక అవార్డును ప్రకటించారు. ఈ అవార్డులపై బాలయ్య, విజయ్ దేవరకొండ స్పందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

**ఇది దైవ నిర్ణయం: బాలకృష్ణ :** ఎన్టీఆర్ జాతీయ అవార్డును తనకు ప్రకటించడం అదృష్టమన్నారు, ఇది దైవ నిర్ణయం, నాన్న ఆశీర్వాదంగా భావిస్తున్నానని నటుడు బాలయ్య తెలిపారు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు ప్రభుత్వం, సీఎం రేవంత్, జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పూర్తి చేసుకున్న అద్భుతమైన ఘడియలు ఒక వైపు.. ఎన్టీఆర్ నట ప్రస్థానం 75 సంవత్సరాల అమృతోత్సవాలు జరుగుతున్న శుభ ఘడియలు మరోవైపు.. నటుడిగా నేను 50 ఏళ్ళ స్వర్ణోత్సవం పూర్తి చేసుకున్న శుభ సందర్భం ఇంకొక వైపు.. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పద్మభూషణ్‌తో సత్కరించిన ఇలాంటి తరుణంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎన్టీఆర్ జాతీయ అవార్డును నాకు ప్రకటించడం నా అదృష్టంగా, దైవ నిర్ణయంగా, నాన్న ఆశీర్వాదంగా భావిస్తున్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన పురస్కారానికి నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జ్యూరీ సభ్యులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**చాలా ఆనందంగా ఉంది: విజయ్ దేవరకొండ :** గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులపై నటుడు విజయ్ దేవరకొండ స్పందించారు. కాంతారావు స్మారక అవార్డు ప్రకటించడం గౌరవంగా ఉందని అన్నారు. నట ప్రపూర్ణ కాంతారావు పేరిట ఈ గౌరవం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి, జ్యూరీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# బీజేపీ బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

● బిఆర్ఎస్ మునిగిపోయే నావా ● వాటాల కోసం పంచాయతీ ● మహేష్ గౌడ్ షాకింగ్ కామెంట్స్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సైనికులకు బాసటగా రాహుల్గాంధీ నిలిస్తే విమర్శలు చేయడం బీజేపీ నేతల దిగజారుడు తనానికి నిదర్శనమని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. అపర ఖాళీ మాత ఇందిరా గాంధీ అని వాజ్పాయ్ కొనియాడిన విషయం కిషన్‌రెడ్డికి తెలవకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సరైన రీతిలో యుద్ధం చేయలేక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రలోభానికి గురై వెనకడుగు వేశారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్పై భారతదేశం చేసిన యుద్ధం తీరు తెన్నుల గురించి తెలియాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఇందిరా గాంధీ హయాంలో జరిగిన యుద్ధం..మోదీ హయాంలో జరిగిన యుద్ధాన్ని పోలుస్తూ ఇందిరాగాంధీ హయాంలోని 90 వేల మంది సైనికులు ముక్కుకు నెలకి రాశారని షాకింగ్ కామెంట్స్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. శుక్రవారం గాంధీభవన్లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ చిట్చాట్ చేశారు. బీజేపీ నేతలు రాహుల్గాంధీపై అవాకులు చెవాకులు పెళుతున్నారు.. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. సైనికులకు బాసటగా రాహుల్గాంధీ నిలిస్తే విమర్శలు చేయడం బీజేపీ నేతల దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. భారతదేశ ప్రజలు అడుగుతున్నారు.. పాకిస్థాన్పై యుద్ధంలో సాధించింది ఏమిటి.. కోల్పోయింది ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అపర ఖాళీ మాత ఇందిరాగాంధీ అని వాజ్పాయ్ కొనియాడిన విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తెలవకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇందిరా గాంధీ హయాంలో వందల సర్జికల్ స్ట్రైక్స్ జరిగాయని గుర్తుచేశారు. సైనిక రహస్యాలను రాజకీయ స్వార్థం కోసం బీజేపీ వాడుకొని లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు మహేష్ కుమార్ గౌడ్. బీఆర్ఎస్ మునిగిపోయిన నావ అని.. ఆ నావలో ఉన్న వస్తువులు(డబ్బుల) కోసం మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతోందని మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. తెలంగాణలో ఎనిమిది సీట్లు ఉన్న బీజేపీతో కలిస్తే బీఆర్ఎస్ ఎనిమిది స్థానాలకు పరిమితమవుతుందని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై సమాధానం చెప్పే దమ్ము కిషన్‌రెడ్డికి ఉందా అని సవాల్ విసిరారు. బీజేపీ నేతలు ముందుగా వారి ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలకి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. కవిత, రాజాసింగ్ వ్యాఖ్యలను పోల్చి చూస్తే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యమని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వాటాల కోసం పంచాయితీ మొదలైందని అన్నారు. నోటీసులు రాగానే కేసీఆర్, ఈటల రాజేందర్కి పాత బంధం మళ్లీ చిగురుచ్చిందని ఎద్దేవా చేశారు. కులసర్వే బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తోందని ఉద్ఘాటించారు. కాళేశ్వరం విషయంలో నోటీసులు రాగానే శామీర్పేటలోని ఓ ఫాంహౌస్లో మాజీ మంత్రి హరీష్‌రావుతో ఈటల రాజేందర్ సమావేశం అయ్యారని ఆరోపించారు మహేష్ కుమార్ గౌడ్. హరీష్ రావుతో కలిసి ఈటల కేసీఆర్తో ఫోన్లో సంభాషించారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కవిత లెటర్ లీక్ వెనక ఆమె ప్రమేయం లేదా కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉండవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. రాజాసింగ్, కవిత వ్యాఖ్యలతో ముడుపులు, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం గుట్టు వీడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ మైత్రి గురించి కవిత చెప్పకనే చెబుతున్నారని అన్నారు. కేసీఆర్, కిషన్‌రెడ్డి కలవడం వల్లే బండి సంజయ్ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పరోక్షంగా చెబుతున్నారని అన్నారు. రాజాసింగ్ లేవనెత్తిన అంశాలకు జవాబు చెప్పకుండా రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం బీజేపీ నేతల చేతగానితనమని మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఇందిరమ్మ ఇండ్లకు టాప్ ప్రయారిటీ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను టాప్ ప్రయారిటీగా తీసుకోవాలి అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ గిరిజన వికాసాన్ని విజయవంతం చేసి చూపించాలి. పాఠశాలలు తెరుచుకునే లోపు వాటి మరమ్మత్తులను పూర్తి చేయాలి. ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో వాగులు వంకల మీద బ్రిడ్జ్‌ను నిర్మించే ల కార్యాచరణ సిద్ధం చేయాలి. ఐటీడీఏ పరిధిలో అంగన్వాడీల బలోపేతం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలి అని మంత్రి సీతక్క తెలిపారు. శుక్రవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు.

### ఇచ్చిన మాట నిలుపుకునేందుకే
## జీపీఓల నియామకం

● సీఎంకు, రెవెన్యూ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన లచ్చిరెడ్డి
● జీపీఓల పరీక్ష ఫలితాలు విడుదల పట్ల హర్షం

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల(జీపీఓ) నియామకం జరుగుతుందని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించబోతున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందన్నారు. జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందన్నారు. సీఎం రేవంతడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్రెడ్డి కృషి ఫలితంగానే ఇదంతా సాధ్యమైందన్నారు. జీపీఓల నియామకానికి సంబంధించిన ప్రక్రియ వేగవంతంగా సాగుతుంది. అందులో భాగంగానే ఇటీవల జీపీఓల నియామకానికి పరీక్షను నిర్వహించారు. శుక్రవారం పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జీపీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గరికె ఉపేందర్ రావు, లక్ష్మి నరసింహా, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేని శ్రీనివాస్రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే లక్ష్యంతోనే రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. భూ భారతిపై భూ యజమానులకు, రైతులకు, ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే రెండు విడుతల సదస్సులు విజయవంతం అయ్యాయన్నారు. జూన్ 3 నుంచి జరిగే మూడో విడత సదస్సుల నాటికి జీపీఓలో విధుల్లో చేరే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ తహశీల్దార్ల సంఘం సెక్రటరీ జనరల్ ఫూల్సింగ్ చౌహాన్, తెలంగాణ తహశీల్దార్ల సంఘం, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మహిళా విభాగాల రాష్ట్ర అధ్యక్షులు ఎం.రాధ, సుజాత చౌహాన్, జీపీఓ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో అగ్రకులాలలకు ఒక న్యాయం?



● బడుగులకు ఇంకొక న్యాయమా ? ● బీఆర్ఎస్ పార్టీలో సొంత బిడ్డలు తప్పు చేసిన అందరికీ ఒకే శిక్ష ఉంటుందన్న కేసీఆర్ మాటలు నీటి మూటలేనా ● బీఆర్ఎస్ పార్టీలో అందరికీ ఒకే న్యాయమనుకుంటే ఈటెల రాజేందర్ ను బర్తరఫ్ చేశారు ● కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను పార్టీ నుండి బర్తరఫ్ ఎందుకు చేయరు ? ● కేసీఆర్ ను ప్రశ్నించిన జాజుల శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బిఆర్ఎస్ పార్టీ నియమావలిని ఎవరు ధిక్కరించిన తన మన అనే భేదం లేకుండా సొంత బిడ్డలనైన వదిలిపెట్టే ప్రసక్తి లేదని అనేక సందర్భాల్లో ప్రకటించిన కేసీఆర్,నేడు తన కూతురు విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీలో అగ్రకులాలకు ఒక న్యాయం బీసీలకు ఇంకొక న్యాయమా ? టిఆర్ఎస్ పార్టీకి మేము కూడా ఓనర్లమే అని అన్నా ఈటల రాజేందర్ ను మంత్రి పదవి నుండి మెడలు పట్టి గెంటి వేశారని, అదేవిధంగా పార్టీ నియమాలని ఉల్లంఘించారని టైగర్ నరేంద్ర విజయశాంతి లను పార్టీ నుండి బహిష్కరించారని ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీ బిజెపిలో విలీనం చేయాలని టిఆర్ఎస్ పార్టీ నాదేనని అంటూ పార్టీని నియమాలను ఉల్లంఘిస్తున్న కేసీఆర్ కూతురు కవితను ఎందుకు పార్టీ నుండి ఎందుకు గెంటి వేయడం లేదని జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.
టిఆర్ఎస్ పార్టీ నియమావళి అందరికీ ఒకే తీరుగా ఉండద అని ఆయన ప్రశ్నించారు టిఆర్ఎస్ పార్టీలో బిడ్డకు ఒక న్యాయం,బడుగులకు ఇంకొక నీతినా నాని ఆయన నిలదీశారు. బహిరంగంగా టిఆర్ఎస్ పార్టీ నియమాల్ని ఉల్లంఘించి మాట్లాడుతున్న కవితను కెసిఆర్ పల్లెత్తు మాట అనకు ఉండడంలో అంతర్యం ఏమిటని కవిత లాగానే టిఆర్ఎస్ పార్టీలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళలు మాట్లాడితే టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇలాగే మౌనంగా ఉండేదా అని ఆయన నిలదీశారు.
టిఆర్ఎస్ పార్టీలో 60 లక్షల మంది సభ్యత్వం తీసుకున్న సాధారణ కార్యకర్త కైనా కేసిఆర్ సొంత కూతురు కైనా నియమావళి ఉండాలంటే టిఆర్ఎస్ పార్టీకి దమ్ముంటే కవితపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
లేదంటే టిఆర్ఎస్ పార్టీలో కేవలం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను మాత్రమే బలి చేస్తామని అగ్రకులాల జోలికి అలాగే కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోలేమనీ కేసీఆర్ బహిరంగంగా ప్రకటించాలని ఆయన కోరారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు టిఆర్ఎస్ ను విశ్వసించాలంటే కవితపై చర్యలైన తీసుకోవాలి.
లేదంటే బీసీ బిడ్డలైన ఈటల రాజేందర్, ఆలే నరేంద్ర విజయశాంతిలను బహిష్కరించడం తాము చేసిన తప్పిదమని ఒప్పుకోవాలని ఒక ప్రకటనలో కేసీఆర్ ను జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

## దళితులను మోసం చేసిన కేసీఆర్

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: మాజీ సీఎం కేసీఆర్ దళిత వర్గాన్ని నట్టేట ముంచారని తెలంగాణ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని కేసీఆర్ అన్నారని.. అది తన కల అని చెప్పారని ఎందుకు పదేళ్లలో అమలు చేయలేదని ప్రశ్నించారు. సోషల్ వెల్ఫేర్ స్కూల్స్‌లో మంచిగా చదువుకున్న విద్యార్థులకు కేసీఆర్ ఏనాడైనా ప్రతిభ పురస్కారాలు ఇచ్చారా అని నిలదీశారు. శుక్రవారం సీఎల్పీ మీడియా పాయింట్‌లో అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడారు. దళిత పిల్లలతో కలిసి కేసీఆర్ భోజనం చేశారా అని అడిగారు అడ్లూరి లక్ష్మణ్. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు 50 శాతం పురస్కారాలను సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని, వాళ్లతో కలసి భోజనం చేస్తున్నారని అన్నారు. మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురికి ఒక్క సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌ను.. ఏనాడైనా ఆ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో తెచ్చారా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి వస్తున్న ప్రజా ఆదరణను చూడలేకనే బీఆర్ఎస్ నేతలు బురద జల్లుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల గురించి కేసీఆర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్లు కేసీఆర్ హయాంలో కమీషన్లు తీసుకున్నది వారేనని ఆరోపించారు. కోకాపేట్ భూముల్లో కమీషన్లు తీసుకున్నారని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు పూలదండ వేసే తీరిక లేని కేసీఆర్ దళితుల గురించి మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని అడ్లూరి లక్ష్మణ్ విమర్శలు చేశారు.

## కొండా లక్ష్మణ్‌ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

### కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుది శ్వాస వరకు శ్రమించిన మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ రాష్ట్ర జాతిపితగా ప్రకటించాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు రాపోలు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి జగదీష్, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జసత్యం పాల్గొని పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి మొదటి మెట్టు కొండ లక్ష్మణ్ బాపూజీ జలదృశ్యంలో ప్రారంభమైందని అన్నారు. ఐదు పర్యాయాలు శాసన సభ్యునిగా డిప్యూటీ స్పీకర్ గా మంత్రిగా విశేష సేవలు అందించిన లక్ష్మణ్ బాపూజీ యావత్ తెలంగాణ సమాజానికి ఆదర్శప్రాయుడని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం తృణప్రాయంగా వదిలేసిన లక్ష్మణ్ బాపూజీ 90 ఏళ్ల వయసులో దేశ రాజధానిలో రాష్ట్ర సాధనకై నిరసన తెలిపారని చెప్పారు. అలాంటి మహోన్నత వ్యక్తి ని తెలంగాణ జాతిపితగా ప్రకటించడం సముచితమని అన్నారు. బాపూజీ త్యాగాలను గుర్తు చేసుకునేందుకు రాష్ట్ర ఏర్పాటు రోజైన జూన్ 2 న రాష్ట్ర సంఘ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగరంలోని జలదృశ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ తడక యాదగిరి, రఘురాం నేత, చంద్రమోహన్, వేముల రాము, రాజు, చందర్ నేత, నిమ్మల వీరన్న జగదీష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ప్రధానిపై అనవసర విమర్శలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి భారత ప్రధానిపై, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిపై అనవసర విమర్శలు చేస్తున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ ఆరోపించారు. గురువారం రోజున మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ర్యాలీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రధానిపై అవాస్తవ విమర్శలు చేశారని అన్నారు.
ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టంగా చెప్పారు– యుద్ధం తాత్కాలిక విరమణకు ట్రంప్ కు సంబంధం లేదని. భారత్, పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించినట్లు తాను చెప్పుకోవడం లేదని ట్రంపే స్వయంగా ప్రకటించినప్పటికీ మన ముఖ్యమంత్రి ఆ విషయాన్ని పెడచెవిన పెట్టి ప్రధానమంత్రి ట్రంప్ కు మోకరిల్లాడని అసత్యాలు వల్లించడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి... 1962 యుద్ధంలో ఓడిపోయి, లఢాఖ్ అక్సాయ్ చిన్ ప్రాంతంలోని 38,000 చదరపు కిలోమీటర్ల మన భూభాగాన్ని చైనాకు కోల్పోయినందుకు కాంగ్రెస్ ప్రధానమంత్రులను ఆదర్శంగా తీసుకోవాలా? మీ పార్టీ ప్రభుత్వ నిర్వాకంతో భారత ఆర్మీ కోలుకోలేనంత ఓటమిని మూటగట్టుకున్నందుకు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవాలా? లేక కశ్మీర్ ను ఆక్రమించిన పాకిస్తాన్ ను దెబ్బతీసి, తిరిగి మన భూభాగాన్ని తెచ్చుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనాన్ని ఆదర్శంగా తీసుకోవాలా? అప్పుడు తాత వదిలేసిన భూభాగాన్ని ఇప్పుడు మునిమనవడు ప్రధాని అయితే తిరిగి తెస్తాడంటే నమ్మేటంత మూర్ఖులు ఎవరూ లేరిక్కడ. మొత్తం కశ్మీర్ నే వదిలేయకుంటే చాలు అని అన్నారు. పహల్గామ్ లో మన ఆడపడుచుల సిందూరం ఉగ్రవాదులు తుడిచేస్తే, ఆపరేషన్ సిందూర్ తో వారి ఉగ్ర స్థావరాలను, వారికి మద్దతిచ్చిన దేశం సైనిక స్థావరాలను నేలమట్టం చేసి, మన సత్తాను ప్రపంచానికి చాటిన చేవ కలిగిన నరేంద్రుని నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అని అన్నారు. సైనికుల వెంట ప్రతి భారతీయ పౌరుడు ఉన్నాడని తెలియజేయడానికి సైన్యానికి మద్దతుగా తిరంగా ర్యాలీ చేస్తున్న బీజేపీకి ఎక్కడ ప్రజల మద్దతు పెరుగుతుందో అన్న అసూయతో మీరు, మీ పార్టీ కేవలం స్వార్థంతో ఇన్నాళ్ల తరువాత జైహింద్ ర్యాలీ మొదలుపెట్టిన వైనం ప్రజలకు తెలియదనుకుంటున్నారా అని ప్రశ్నించారు. అట్టడుగు నుండి 4వ ఆర్థిక శక్తిగా ఎదిగిన భారత్ ను చూసి తట్టుకోలేక ఏదోవిధంగా నష్టపరచాలని కొందరు దేశద్రోహులు కుట్రలతో ఏవేవో కథనాలు వండి వారుస్తుంటారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న మీరు కూడా వారి సరసన చేరకండి అని స్పష్టం చేశారు. దేశం సమర్థవంతమైన నాయకత్వం కింద దినదినప్రవృద్ధి చెందుతోంది. ఎవరు ఔనన్నా కాదన్నా, ఎలా గింజుకున్నా ఇది వాస్తవం. అందుకు అందరం ఆనందించే సమయం అని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయింది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రోజు రోజుకు బలాన్ని పుంజుకుంటోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోతుంది. ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు ఆలోచిస్తున్నారని, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత, మాకు గొప్ప ఫలితాలు ఉంటాయి, పార్లమెంటులో ఏదో చేస్తాం అని అనేక మంది నాయకులు చెప్పారు. కానీ ప్రజలు బీఆర్ఎస్కి పార్లమెంటులో సున్నా స్థానాలు ఇచ్చారు. టీఆర్ఎస్ పార్టీ చెల్లని రూపాయిలా మారిపోయింది. టీఆర్ఎస్ని బీఆర్ఎస్గా మార్చిన రోజే ప్రజలు ఈ రెండు పార్టీలను కలిపి వీఆర్ఎస్ ఇచ్చారు. మీరు ఫామ్ హౌస్కే పరిమితమైతే మంచిది అని స్పష్టం చేశారు. తరువాత బీఆర్ఎస్ కొత్త కథలు చెబుతోంది. బీజేపీతో కలవాలంటోంది, విలీనం చేయాలంటోందని చెప్పుకుంటూ.. ఇలా అప్పుడప్పుడు ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవల రెండు ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. గ్రాడ్యుయేట్స్ ఎంఎల్సీ, టీచర్స్ ఎంఎల్సీ కానీ టీఆర్ఎస్ ఆ పోటీకి ముందుకు రాలేదు. నేటి భారతీయ జనతా పార్టీ పూర్వ స్వరూపం జనసంఘ్, అంత్యోదయ లక్ష్యంతో పనిచేస్తున్నాయి. అదే దిశగా పేదల కోసం, రైతుల కోసం, మహిళల కోసం పనిచేస్తోంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండు రోజుల క్రింద ఎంఎస్పీ పెంపు నిర్ణయం తీసుకుంది. దీని వల్ల రూ. 2.5 లక్షల కోట్ల భారం కేంద్రంపై పడినా, రైతులను ఆదుకోవడం ముఖ్యమని భావించింది.

# సర్దార్‌ది కాంగ్రెస్ హత్య



● పేదవాళ్లపై కాంగ్రెస్ నేతల ప్రతాపం ● సర్దార్ హత్య కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
● సర్దార్‌కు న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తాం ● కొత్త కాంగ్రెస్ వసూళ్లకు పాల్పడుతుంది
● బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా గెలిచి కాంగ్రెస్‌లో కొనసాగుతున్న బాబా పసియోద్దీన్ ● కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాదిన్నర అయినా జిహెచ్ఎంసిలో పైసా పనిచేయలేదు ● గతంలో మంజూరై నిధులు ఉన్న పనులు ప్రారంభించని కాంగ్రెస్ ప్రభుత్వం
● అభివృద్ధిపై స్వయంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఫలితం లేదు ● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడుతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపించారు. బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ టిఆర్ఎస్ పార్టీలో కార్పొరేటర్ గా గెలుపొంది కాంగ్రెస్ పార్టీలో చేరి బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను వేధిస్తున్నారని ఆరోపించారు. సర్దార్ అని టిఆర్ఎస్ కు చెందిన నేత 50 చదరపు గజాల ఇల్లు నిర్మించుకుంటుంటే కార్పొరేటర్ బాబా ఫసియొద్దీన్ బ్లాక్ మెయిల్ కు పాల్పడుతూ ఇల్లు కూల్చి వేయిస్తూ, వేధింపుల గురి చేశారని ఆవేధింపుల సర్దార్ ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతల దుర్మార్గాలకు అమాయకులు బలవుతున్నారని ఆరోపించారు. పాత కాంగ్రెస్ వారు ఎలాంటి బ్లాక్ మెయిల్ కు పాల్పోవడం లేదని కొత్త కాంగ్రెస్ మాత్రం పేదలను వేధిస్తూ రక్తం పిలుస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పేదల జోలికి ఎవరు వెళ్లలేదని, అయ్యప్ప సొసైటీలో బలిసిన వాళ్ళు 7, 8 ఫ్లోర్లు ఎలాటి అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టినప్పటికీ పట్టించుకునే వారే లేరని అన్నారు. పక్కనే ఉన్న అల్లాపూర్, పర్వత్ నగర్లలో మున్సిపల్ అధికారులు పేదవారిని ఎందుకు వేధిస్తున్నారని అన్నారు. ప్రజా వాణి కేవలం కాంగ్రెస్ పార్టీ వారికి చెందిన నేతలకు ఉపాధిగా మారిందని ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడం అధికారులను పంపించడం అక్రమంగా వసూలు చేయడం జరుగుతుందన్నారు. సర్దార్ హత్యకు కారణమైన వారిపై తూతూ మంత్రంగా కాకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. ఫతేనగర్ లో ఫోటోవర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖను ఒప్పించి 60 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే ఇంతవరకు ఆ పనులు చేపట్టలేదని ఇటీవల పాత ఫోటోవర్ బ్రిడ్జి కూలి పలువురికి గాయాలైన సంఘటన గుర్తు చేశారు అదేవిధంగా అదే ప్రాంతంలో మరొక నిర్మాణానికి 40 కోట్ల రూపాయలు మంజూరు చేసినప్పటికీ ఇంతవరకు నిర్మాణాలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఈ రెండు పనుల విషయమై తాను గతంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ప్రారంభించాలని కోరినప్పటికీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా
'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
**టెండర్ నోటీసు నెం. E1/W-1/GF/2025-26/001,** **తేది: 30-05-2025**
కల్వకుర్తి మునిసిపాలిటీలో జెనెరల్ ఫండ్ కింద (1) పనులకు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌లో టెండర్లు పిలిచారు. **అంచనా వ్యయం: రూ. 10.00 లక్షలు.** పని పేరు: 2025-26 జనరల్ ఫండ్ కింద కల్వకుర్తి మునిసిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ జిమ్ పరికరాల సరఫరా మరియు సంస్థాపన. బిడ్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం: 30-05-2025 మ॥ 3.30 గం॥లకు. బిడ్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం: 02-06-2025 మ॥ 4.30 గం॥ల వరకు. మరిన్ని వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అంటే "www.eprocurement.gov.in"లో చూడవచ్చు. బిడ్‌లను ఆహ్వానిస్తున్న అధికారి కమీషనర్, కల్వకుర్తి మునిసిపాలిటీ, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, సెల్ నెం. 9110540243, 7331109838.
DIPR.RO.No.2816-PP/CL/Advt/1/2025-26 , Dt: 30-05-2025
సం/- కమీషనర్, కల్వకుర్తి మునిసిపాలిటీ

AU SMALL FINANCE BANK
Registered Office:19-A Dhuleshwar Garden, Jaipur, Rajasthan, India, 302001.
www.aubank.in

**LOAN AGAINST GOLD - AUCTION NOTICE ON "AS IS WHERE IS" BASIS**

The below mentioned borrower/s have been issued notices to pay their outstanding amounts towards the loan against gold facilities availed from AU Small Finance Bank Limited ("Bank"). Since the borrower/s has/have failed to repay his/their dues, we are constrained to conduct an auction of pledged gold items/articles on **06 JUNE 2025 between 11:00 AM – 3:00 PM (Time)** at below mentioned branches according to the mode specified therein. In the case of deceased borrowers, all conditions will be applicable to legal heirs. Please note that in the event of failure of the above auction, the bank reserves its right to conduct another auction without prior intimation.

**E-Auction Branch Details (E-auction will be conducted by using Weblink - https://gold.samil.in)**

**ACHAMPET - 24660001941139 24660002548222 24660002772919 25660000040580 | ARMOOR - 24660001880573 24660001903132 24660001917955 24660001964465 24660002517771 24660002601253 | BANSWADA - 24660002011083 24660002795785 | BHUPALPALLY - 24660001879825 24660001883797 24660001956801 24660001971502 24660001976863 | BODHAN - 24660001860361 24660002002050 24660002326200 | CHOUTUPPAL - 24660001866270 24660001975004 24660002788599 | GADWAL - 24660001936159 | GAJWEL - 24660001897771 24660001914751 24660001982511 | GHANPUR - 24660001859104 24660001881351 24660001895384 24660001941499 24660002029029 | HANAMKONDA - WARANGAL - 24660001886892 24660001959845 24660002002880 24660002040617 24660002426432 24660002749094 24660002750421 24660002781682 24660002788999 25660000031207 25660000131129 | HUSNABAD - 24660001957109 24660002016784 24660002523439 | HUZURABAD - 24660001858305 24660001959005 24660002007131 24660002008699 24660002012541 25660000006955 25660000053355 25660000065693 25660000068437 25660000071101 | HYDERABAD-BANJARA HILLS - 24660002033771 | HYDERABAD- KUKATPALLY - 24660002008769 | JAGTIAL - 24660001857627 24660001906226 24660002005454 24660002267930 24660002268008 24660002672257 25660000095465 | JANGAON - 24660001871930 24660001900347 24660001967460 24660002013049 24660002023260 24660002106294 | JOGIPET - 24660001899817 24660001903602 24660002000864 24660002017572 24660002017982 24660002044120 24660002444987 | KAMAREDDY - 25660000008362 | KARIMNAGAR - 24660001861969 24660002457103 25660000008232 25660000080284 | KHAMMAM - 25660000060252 25660000166803 | KODAD - 24660001878237 24660001986414 24660002023740 | KONDAMALLEPALLI - 24660001891992 24660001996634 | KORUTLA - 24660001870692 24660001889906 24660001901405 24660002003218 24660002030616 24660002060719 24660002077507 24660002143934 24660002768807 | KOTHAGUDEM - 24660002162957 24660002533100 | MADHIRA - 24660001892750 24660001892810 | MAHABUBABAD - 24660001918564 24660001929873 24660001929943 24660001931258 24660001985765 24660001997123 24660002010824 24660002523649 | MANTHANI - 24660001865502 24660001873386 24660001938125 24660002775704 | MEHBOOBNAGAR - 24660001926068 24660002751359 | MIRIYALGUDA - 24660001863135 24660001867508 24660001915069 24660001928024 24660001949494 24660002013939 24660002017442 24660002286204 24660002504525 24660002753095 25660000154225 | MOTHKUR - 24660001893978 25660000062658 25660000076372 | NAGARKURNOOL - 24660001992512 24660002001272 24660002462693 | NARAYANAPET - 24660001858655 24660001862477 24660001872008 24660001979777 24660002643993 24660002767719 | NARAYANKHED - 24660001870092 24660001884995 24660001909111 24660001996744 24660002504425 | NARSAMPET - 24660001880713 24660001908313 24660001926938 24660001957949 24660002034389 | NIZAMABAD - 24660002025636 24660002213413 | PARKAL - 24660001860811 24660001864304 24660001874074 24660001878427 24660001973458 24660002000944 24660002001322 24660002745851 24660002766271 25660000026237 25660000077000 25660000159756 | SANGAREDDY - 24660001943765 24660001962169 24660001986594 | SATHUPALLI - 24660002003868 | SHADNAGAR - 24660001941179 24660002003538 24660002277381 24660002795615 25660000137118 | SIDDIPET - 24660001914731 24660001969316 24660002008319 24660002014537 24660002025896 24660002529928 | SURYAPET - 24660001869184 24660001948546 | THORRUR - 24660001961031 24660002462803 | VEMULAWADA - 24660001880513 24660001921977 24660001924522 24660001924852 24660001929993 24660001930680 24660001982551 24660002028171 24660002043392 24660002139262 24660002185194 24660002296004 24660002750691 25660000063586 | VIKARABAD - 24660001992522 24660002448230 | WANAPARTHY - 24660001868186 24660002568094 24660002585891 | WARANGAL - HANAMKONDA - 24660001968338 25660000150593 | YADADRI-BHONGIR - 24660001887500 | ZAHEERABAD - 24660001895424 |**

**Note:** The auction is subject to certain terms and conditions mentioned in the bid form, which is made available before the commencement of auction.

Sd/-
Manager
AU Small Finance Bank Limited

సూర్య
హైదరాబాద్
శనివారం
31 మే 2025
సంపాదకీయం
editpage@suryaa.com



# తండ్రి పార్టీలో కవిత కుంపటి

తెలంగాణ రాజకీయాల్లో కల్వకుంట్ల కుటుంబం ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. అయితే, ఇటీవల ఈ కుటుంబంలో ఏర్పడుతున్న అంతర్గత విభేదాలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా కల్వకుంట్ల కవిత భాజపా నిర్బంధానికి గురైన సందర్భంలో ఆమె పార్టీ, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), అనుకున్న స్థాయిలో మద్దతు ఇవ్వక పోవడం ఆమె అసంతృప్తికి కారణమైంది.కవితపై ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీజేపీ చర్యలు తీసుకున్నప్పుడు, బీఆర్ఎస్ పార్టీ స్పందన చాలా నిష్క్రియంగా కనిపించింది. పార్టీ ఆమెను రక్షించే ప్రయత్నం చేయకపోవడం, మీడియా ముందూ, ప్రజల ముందూ ఆమెకు పూర్తిగా మద్దతుగా నిలవకపోవడం వల్ల ఆమె పార్టీపై విశ్వాసాన్ని కోల్పోయింది. బీజేపీ చర్యలను కేవలం రాజకీయ ప్రతీకారంగా భావించినప్పటికీ, బీఆర్ఎస్ నాయకత్వం ఈ విషయంలో స్పష్టతతో మాట్లాడకపోవడం ఆమె మనసులో గాయాన్ని కలిగించింది.

ఇంకొక కీలక అంశం, పార్టీ నిర్మాణంలో ఆమె పాత్రను లెక్కచేయకుండా, ఆమె సోదరుడు కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వడం. కవిత తన రాజకీయ జీవితం మొత్తాన్ని ప్రజలతో నడుపుతూ, ఉద్యమాల్లో పాల్గొంటూ తీసుకువచ్చిన అనుభవాన్ని పక్కనపెట్టి ఆమెకు ఎటు వంటి స్థానం ఇవ్వకపోవడం ఆమెలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. ఈ వివక్షపై ఆమె తన తండ్రికి రాసిన లేఖలో ఆవేదనను వ్యక్తపరిచారు.

ఈ పరిణామాలు కుటుంబ రాజకీయాల్లో అధికారానికి ఉన్న ప్రాముఖ్యతను స్పష్టంగా చూపుతున్నాయి. కేసీఆర్ తన వారసత్వంగా కేటీఆర్ను నిర్దేశించడంలో చూపిన మొగ్గు, కవితను నిర్లక్ష్యం చేయడం, కుటుంబంలో ఒక సమతుల్య సమీకరణం లేకపోవడం – ఇవన్నీ ఆమెను పార్టీతో అంతర్గతంగా దూరం చేసే శాయి.ఇది కేవలం బీఆర్ఎస్ లోనే కాదు, వైఎస్సార్ కుటుంబంలో కూడా అలాంటి సంఘటనలు చూశాం. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మారిన తర్వాత, ఆయన సోదరి షర్మిలను పూర్తిగా పక్కన పెట్టారు. దాంతో, షర్మిల తెలంగాణలో తన స్వంత పార్టీ ఏర్పాటు చేశారు. ఆమె కూడా తండ్రి వారసత్వం తనదే అని నమ్మకం కలిగి, ప్రత్యేక ప్రయాణం మొదలుపెట్టారు. ఈ రెండు ఉదాహరణలు కుటుంబ రాజకీయాల్లో 'పవర్ పోలిటిక్స్' ఎలాంటిదో స్పష్టంగా చూపిస్తున్నాయి. కుటుంబ సభ్యులే అయినప్పటికీ, అధికారానికి చేరువగా లేకపోతే వారికి పార్టీలో స్థానం ఉండదు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన విషయమే.కవిత, కేసీఆర్ మధ్య విభేదాలు ఎంతగానో రాజకీయాలను ప్రభావితం చేయ వచ్చు. కానీ, చివరికి ఏమి ముఖ్యం అంటే అధికారం. అధికారం ఉండాలన్నది అసలు మాట. షర్మిల, కవిత ఇద్దరూ కుటుంబంలో ఉన్నా, తగిన స్థానం లేక పోవడం వల్లే రాజకీయంగా వేరు పడ్డారు. ఇది ప్రజలకు ఒక గట్టి హెచ్చరిక. కుటుంబ నియంత్రిత పార్టీలు ప్రజల కోసం కాదని గుర్తించాల్సిన సమయం వచ్చింది. ఒక కుటుంబం మాత్రమే నాయకత్వం దక్కించుకోవడం, మిగిలిన వారిని పక్కన పెట్టడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం.తెలంగాణ రాష్ట్రానికి స్వతంత్రతను సాధించేందుకు జరిగిన ఉద్యమంలో, కల్వకుంట్ల కవిత పాత్రను మరిచిపోలేము. ఆమె విద్యార్హత, విశ్లేషణ సామర్థ్యం, మహిళా నాయకురాలిగా ఆమెకున్న దూకుడు అన్నీ బీఆర్ఎస్ పార్టీలో ఆమెకు శక్తివంతమైన స్థానం కల్పించాలి. కానీ, ఈ పార్టీ వ్యవస్థలో ఆమె పాత్ర క్రమం గా తగ్గిపోవడం, ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కాం వంటి కేసుల సమయంలో పార్టీ మద్దతు లేకపోవడం, ఆమెను రాజకీయంగా ఒంటరిగా నిలిపివేసింది. ఆమెపై కేసు రావడంలో బీజేపీ రాజకీయ లక్ష్యాలు ఉండవచ్చు. కానీ అంతటి తో ఆగకుండా, ఆమెను ప్రత్యక్షంగా లక్ష్యంగా చేసుకోవడం, మీడియా పర్యవేక్షణలో ఆమె ప్రతీ చర్యను విచారించడంలో తటస్థత లేదని భావించ వచ్చు. కానీ, ఇది బీజేపీ వ్యూహంగా ఉన్నా – అదే సమయంలో బీఆర్ఎస్ నేతృత్వం ఆమెకు మద్దతు ఇవ్వకపోవడం, రాజకీయ వ్యూహాల కింద "ఆత్మసమ ర్పణ" లలినిపిస్తోంది. ఇది కుటుంబ రాజకీయాల సున్నితతను చెబుతుంది.అదే సమయంలో, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్గా కేటీఆర్కు పదవి అప్పగించడాన్ని ఒక సహజ రాజకీయ వారసత్వంగా చూడాలా? లేక బీఆర్ఎస్లో ఒక ప్రత్యేక వర్గం పక్షపాతంగా వ్యవహరించిందా? అనే సందేహాలు ప్రజలలో రేకెత్తుతు న్నాయి. కవిత వంటి నాయకురాలు– ఉద్యమంలో కష్టపడినది, ఎన్నో సభల్ని నిర్వహించిన–ఆమెను ఇలా పక్కన పెట్టడం, పార్టీలో స్థానం లేకుండా చేయడం ఒక రాజకీయ అవకాశ హింసగా కనిపిస్తుంది. ఈ సమయంలో కవిత తన తండ్రికి రాసిన లేఖ , ఆమె వ్యక్తిగత గాయాన్ని, రాజకీయంగా ఎదుర్కొంటున్న అన్యాయాన్ని వ్యక్తీకరించేది. లేఖలో ఆమె వాడిన కొన్ని పదాలు, వాక్యా లు నేరుగా కాకపోయినా, లోతుగా చూస్తే – బీఆర్ఎస్ లో ఆమెకు ప్రాధాన్యత తగ్గిందని చెప్పకనే చెబుతున్నాయి. ఆమెను పార్టీ వ్యవస్థ నుండి వేరుచేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారన్న అనుమానాన్ని కలిగిస్తాయి.ఇది కేవలం వ్యక్తిగతంగా ఆమె అనుభవిస్తున్న సమస్య కాదు. ఇది భారత దేశంలో 'వారసత్వ రాజకీయాలు' ఎలాగో తెలియజేసే ఉదాహరణ. ఒకే కుటుంబంలో రెండు, మూడు తలాల మధ్య–అధికారం ఎవరికి చెందాలన్న విషయంలో వచ్చే రాజకీయ పోరు ఇది. ఇలాంటిదే వైఎస్సార్ కుటుంబంలో కూడా జరిగింది. షర్మిల, జగన్ మధ్య వచ్చిన విభేదాలు , చివరికి షర్మిలను ప్రత్యేక పార్టీ స్థాపన వైపు నడిపించాయి.జగన్ పూర్తిగా అధికారం అందుకున్న తర్వాత షర్మిలను పూర్తిగా పక్కన పెట్టా రు. ఆమెను ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలోకి అడుగు పెట్టనీయలేదు. అదే సమ యంలో ఆమె తన తండ్రి పట్ల నిబద్ధత చూపుతూ, తెలంగాణలో ఒక కొత్త రాజకీయ బలంగా ఎదగాలనుకుంది. ఇదే కోణంలో చూస్తే కవిత పరిస్థితి కూడా అంతే. ఆమె సుదీర్ఘంగా పోరాడినా, పార్టీలో తండ్రి వద్ద ఆమెకు అండ లేక పోవడం ఆమెను కూడా షర్మిల తరహాలో రాజకీయంగా ఓ డామినేట్ చేసిన వారసత్వానికి బలిగా మారినట్లు చూపుతోంది.ఇక్కడ ప్రశ్నించాల్సింది: కుటుంబ రాజకీయాలు ప్రజాస్వామ్యంలో ఎంతవరకు న్యాయంగా ఉంటాయి? ఒకే కుటుంబంలోని ఇద్దరు నేతల మధ్య కేవలం పురుషుడైనందుకే అధికార వారసత్వం అతనికి వస్తుందా? మహిళ కష్టపడినా, బలంగా నిలిచినా ఆమెను వెనక్కి నెట్టడం సమాజానికి ఎలాంటి సంకేతాలు ఇస్తుంది?కవిత విషయంలో ఇటువంటి పరిణామాలు ఆమె రాజకీయ భవిష్యత్తును ప్రశ్నా ర్థకం చేస్తున్నా, ప్రజల్లో ఆమెకు ఉన్న ప్రాధాన్యత, మహిళా నాయకురాలిగా ఆమె సుస్థిరమైన గుర్తింపు ఆమెను త్వరగా వెనక్కి తగ్గనివ్వదు. అంతేగాక, ఆమె రాజకీయంగా మరో ప్లాట్ఫాం కోసం సిద్ధపడే అవకాశాలు ఉన్నాయని, ఆమెకు వ్యక్తిగతంగా ఉన్న సంపర్కాలు, సామాజిక మద్దతు ఇవన్నీ కలిపి ఆమెను మరో దారిలో నడిపే అవకాశాలు ఉన్నాయన్నది స్పష్టంగా కనిపిస్తోంది.ఇదంతా ఒకవైపు కనిపిస్తున్న కోణం అయితే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన కుటుంబానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ప్రజలకు అసంతృప్తి ఉంది.అలాగే బిసిలు ,ఇతర వెనుకబడిన వర్గాలు కేసి ఆర్ ని నమ్మే పరిస్థితుల్లో లేరు.ఇక కవిత రాజకీయాలు అసలే హీనంగా ఉన్న బి ఆర్ ఎస్ ప్రతిష్టను ఇంకా క్షీణించేలా చేస్తాయి. కవిత ఎంత చేసినా కేసి ఆర్ కూతురుగా తప్ప స్వంత ఉనికి లేకపోవడం వల్ల ఇప్పుడైతే ఆమె రాజకీయ భవిష్యత్తు ప్రమాదంలో పడ్డట్టే.కవిత కుంపటి కేసిఆర్ ని ,బి ఆర్ ఎస్ ని ఎలా ప్రభావితం చేస్తుందో వేచి చూడాల్సిందే!

# ఉక్రెయిన్ ను దహిస్తున్న వ్యాపారాధిపత్య దాహం




**తేజస్వి**
**హైదరాబాద్**

21వ శతాబ్దపు ప్రపంచ చరిత్రలో 2022 ఫిబ్రవరిలో ప్రారంభమైన రష్యా–ఉక్రెయిన్ యుద్ధం అనేది ఒక మైలురాయి సంఘటనగా నిలిచింది. ఇది కేవలం రెండు దేశాల మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణ మాత్రమే కాదుబీ ఇది అంతర్జాతీయ శక్తుల మధ్య జరుగుతున్న వ్యూహాత్మక పోరాటం. ఈ యుద్ధం వెనక ఉన్న కారకాలు ఎన్నో, వాటిలో ముఖ్యమైనవి రాజకీయ వ్యూహాలు, శక్తి ఆధిపత్యం, ఖనిజ సంపదలపై ఆధారపడిన వసూళ్ళు మరియు ప్రపంచంలో పెరుగుతున్న అనిశ్చితి వాతావరణం.

ఉక్రెయిన్ అనేది పశ్చిమ యూరప్ మరియు ఈశాన్య యూరప్ మధ్య ఉన్న ఒక కీలకమైన భౌగోళిక కేంద్రంగా నిలిచింది. దీని భవిష్యత్ స్థితి యూరప్, ఆసియా, అమెరికా దేశాల ఆర్థిక మరియు వ్యూహాత్మక పరంగా ప్రభావితం చేసే స్థాయిలో ఉంది. ముఖ్యంగా ఉక్రెయిన్ లోని ఖనిజ సంపదలు, వ్యవసాయ వనరులు, భవిష్యత్తులో లిథియం ఆధారిత టెక్నాలజీలకు అవసరమైన మూలధనాలు %–% ఇవన్నీ ప్రపంచ శక్తుల దృష్టిని ఆకర్షించాయి.

ఈ యుద్ధం అమెరికా మరియు యూరోపియన్ యూనియన్ వంటి పశ్చిమ దేశాలకు ఒక అవకాశంగా మారింది. వారు ఉక్రెయిన్కు మద్దతు తెలిపే పేరుతో ఆయుధాలు, ఆర్థిక వనరులు సరఫరా చేస్తూ తమ స్వప్రయోజనాలను సాధించుకునే విధంగా వ్యవహరిస్తున్నారు. రష్యా ఆక్రమణను నిరసిస్తూ ప్రపంచానికి తమ మానవతా దృక్పథాన్ని చూపించేలా నటించేవారు కూడా యుద్ధం పొడిగింపుతో ఆయుధ తయారీ కంపెనీలకు కలిగే లాభాలు, ఉక్రెయిన్ నిక్షిప్త ఖనిజాలపై నియంత్రణకు పావులుగా మారిన విధానం , ఇవన్నీ ఈ యుద్ధాన్ని కేవలం 'ఆత్మరక్షణ'గా చూడకుండా, ఒక 'ఆర్థిక వ్యూహ యుద్ధం'గా చూడాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి.

ఇకపోతే, ఉక్రెయిన్ ప్రజలకు ఈ యుద్ధం తెచ్చింది శాపంగా మారింది. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కోట్లాది మంది శరణార్థులుగా మారారు. దేశం యొక్క ఆర్థిక వ్యవస్థ ధ్వంసమయ్యింది. ప్రపంచం మొత్తం ఈ యుద్ధ ప్రభావాలతో తలకిందులవుతోంది . చమురు ధరల పెరుగుదల, ఆహార పదార్థాల కొరత, అంతర్జాతీయ మార్కెట్లలో నిశ్చితి లేకపోవడం,ఇవన్నీ ఈ ఘర్షణ వల్ల ఏర్పడిన ప్రభావాలు. ఉక్రెయిన్, రష్యా మధ్య చరిత్ర అనేది చాలా సంక్లిష్టమైనది. ఇది శతాబ్దాలుగా కొనసాగుతున్న సామ్రాజ్య విస్తరణ, రాజకీయ ప్రభావం, భాషా–సంస్కృతి ఆధిపత్య పోరాటాలతో నిండి ఉంది. ఈ రెండు దేశాలు ఒకే స్లావిక్ మూలాల నుండి వెలసినప్పటికీ, కాలక్రమంలో అవి వేరుపడుతూ, వ్యక్తిగత స్వతంత్రత మరియు జాతీయత కోసం పోరాడుతూ వచ్చాయి. ఈ విభేదాలు రాజకీయంగా మాత్రమే కాకుండా, సంస్కృతిపరంగా, భాషాపరంగా, మతపరంగానూ విస్తరించాయి.

ఉక్రెయిన్లోని ఖనిజ వనరులు ప్రపంచదేశాలకు ఒక రహస్య కోశంలాంటివి. అక్కడ లభించే లిథియం, నికెల్, మాంగనీస్, టిటానియం వంటి అరుదైన మూలకాల పట్ల పశ్చిమ దేశాలు చూపుతున్న ఆసక్తి కేవలం సహజమైన మద్దతుగా కాదు, వ్యూహాత్మకంగా ఉంది. లిథియం అనేది ఆధునిక టెక్నాలజీకి హృదయం వంటిది. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రిక్ కార్లు, ల్యాప్టాప్లు మరియు సైనిక అవసరాల కోసం తయారుచేసే బ్యాటరీలలో లిథియం కీలకంగా పనిచేస్తుంది. ఈ మూలకం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్కు లోనవుతుంది. ముఖ్యంగా చైనా లిథియం ఉత్పత్తిలో ఆధిపత్యం చెలాయిస్తుండటంతో, అమెరికా, యూరోపియన్ యూనియన్ లాంటి దేశాలు చైనాను మళ్ళీ మించిన ప్రత్యామ్నాయ వనరుల కోసం అన్వేషణ మొదలుపెట్టాయి. ఈ సందర్భంలో ఉక్రెయిన్ వారికి ఒక అద్భుతమైన అవకాశంగా కనిపించసాగింది.

ఇక నికెల్, మాంగనీస్, టిటానియం వంటి ఇతర ఖనిజాలు పరిశ్రమల్లో మరియు రక్షణ రంగంలో కీలక పాత్ర పోషిస్తాయి. నికెల్ స్టెయిన్లెస్ స్టీల్ తయారీలో వాడబడుతుంది. మాంగనీస్ స్టీల్ను బలంగా ఉంచేందుకు అవసరమవుతుంది. టిటానియం అంతరించిపోతున్న అరుదైన మూలకం. ఇది తక్కువ బరువుతో ఎక్కువ బలం కలిగి ఉండటంతో విమానాలు, ఉపగ్రహాలు, మిస్సైల్ల తయారీలో చాలా కీలకం. అంతేకాకుండా ఇది శరీరంలోని ఎముకలతో అనుకూలంగా కలిసిపోతుందనే కారణంతో వైద్య రంగంలో కూడా విస్తృతంగా వాడబడుతుంది. రష్యా మరియు చైనాల మధ్య ఈ మూలకాలు దాదాపుగా ప్రభావంలో ఉండటంతో, ఉక్రెయిన్లో ఇవి లభించడమంటే పశ్చిమ దేశాలకు అదృష్టంగా మారింది.

ఉక్రెయిన్ పర్వత ప్రాంతాల్లో, తూర్పు ప్రాంతాల్లో విస్తారమైన కోల్, ఐరన్ ఓర్ భండారాలు ఉన్నాయి. ఇవి యుద్ధపరిస్థితుల మధ్య కూడా నిరంతరంగా పశ్చిమ దేశాలకు ఉపయోగపడే విధంగా వ్యూహాత్మక ఒప్పందాలు జరుగుతున్నాయి. మిగతా ప్రపంచానికి కనిపించని ఈ పునాది లోతుల్లో పశ్చిమ దేశాల వ్యాపార వ్యూహాలు దాగి ఉన్నాయి. అమెరికాకు చెందిన బహుళజాతి సంస్థలు ఇప్పటికే ఉక్రెయిన్ ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ, బహుళ సంవత్సరాల మైనింగ్ లీజులు పొందేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇది సహాయమని చెబుతూ వారు ప్రవేశిస్తుంటే, నిజంగా వారు లక్ష్యించేది ఈ ఖనిజ సంపదలే.

అంతేకాదు, ఉక్రెయిన్లోని న్యాచురల్ గ్యాస్ వనరులు యూరోపియన్ యూనియన్కు మరో పెద్ద కారణంగా నిలుస్తున్నాయి. రష్యా నుండి వచ్చే గ్యాస్పై ఆధారపడటం వలన గతంలో యూరోప్ అనేక విధంగా ఒత్తిడులకు లోనైంది. ఇప్పుడు ఉక్రెయిన్లో నిక్షేపించిన గ్యాస్ వనరులపై ఆధారపడితే, రష్యా ఆధిపత్యాన్ని తగ్గించుకోవచ్చని వారు భావిస్తున్నారు. పైప్లైన్లు, గ్యాస్ నిల్వ కేంద్రాలపై ఇప్పటికే పశ్చిమ దేశాలు లక్ష్యంగా పెట్టాయి. ఒకవైపు ఉక్రెయిన్కు మద్దతుగా మాట్లాడుతూనే, మరోవైపు భవిష్యత్తులో ఈ వనరులపై సంపూర్ణ అధికారం పొందేందుకు వారు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.

ఈ విధంగా చూస్తే, ఉక్రెయిన్ పై పశ్చిమ దేశాల ఆసక్తి మానవతా సహాయం పేరుతో మొదలై, ఆర్థిక దోపిడీ దిశగా వెళ్తోంది. ఖనిజాలపై ఆధిపత్యం, టెక్నాలజీ రంగంలో ఆధునిక ఆయుధాల తయారీకి అవసరమైన మూలకాల పట్ల దాహం %–% ఇవన్నీ ఈ యుద్ధాన్ని కొనసాగించే అసలు శక్తులు. ఉక్రెయిన్ ప్రజల బాధ, దేశ నాశనం, ప్రజల పారిపోయే పరిస్థితి %–% ఇవన్నీ ఈ వ్యాపార దురాశ ముందు చిన్నవిగా మారిపోతున్నాయి. ఈ దుర్మార్గ వ్యూహం వల్ల నష్టపోతున్నది ఉక్రెయిన్ మాత్రమే కాదు %–% ప్రపంచ శాంతి, భద్రత కూడా దీనివల్ల పతనం చెందుతోంది.

ఉక్రెయిన్పై రష్యా దాడి ప్రారంభమైన వెంటనే పశ్చిమ దేశాలు, ముఖ్యంగా అమెరికా మరియు యూరోపియన్ యూనియన్, ఈ యుద్ధాన్ని మానవతా సంక్షోభంగా చూపిస్తూ ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. అయితే దీనికిప్పుడప్పటికే రాజకీయ, వ్యాపార, భద్రతా లక్ష్యాల సమ్మేళనంగా రూపు మార్చుకుంది. పశ్చిమ దేశాలు ఈ యుద్ధాన్ని ఒక అవకాశంగా మలచుకుంటూ, తమ ఆయుధ వ్యాపారాన్ని విస్తరించడంలో, నాటో శక్తిని పెంచడంలో, శక్తి వనరులపై ఆధిపత్యాన్ని సాధించడంలో మక్కువ చూపిస్తున్నాయి.

అమెరికా నాటో మిత్రదేశాలకు నాయకత్వం వహిస్తూ ఉక్రెయిన్కు భారీ స్థాయిలో రక్షణ సామగ్రిని సరఫరా చేస్తోంది. మొదట్లో ఇది మానవతా సహాయంగా మొదలైనా, ఆ తర్వాత ఇది అమెరికా ఆయుధ కంపెనీలకు పెద్ద మార్కెట్గా మారింది. డ్రోన్లు, ట్యాంకులు, మిసైళ్ళు, యాంటీ ఎయిర్ఫోర్స్ సిస్టమ్లు, నైట్ విజన్ గోగుల్స్ %–% ఇలా వేల కోట్ల డాలర్ల విలువైన ఆయుధాలు ఉక్రెయిన్కు పంపబడ్డాయి. ఇవి ఉచితంగా ఇస్తున్నట్లు కనిపించినా, అవి గణనీయంగా అమెరికా డిఫెన్స్ పరిశ్రమలకు లాభాలు తెచ్చిపెట్టాయి. ప్రభుత్వ సహకారంతో ప్రైవేట్ సంస్థలు ఈ యుద్ధాన్ని వ్యాపార అవకాశంగా మలచుకుంటున్నాయి.

నాటో సైనిక జట్టు ఉక్రెయిన్ సరిహద్దుల్లో తమ శక్తిని పెంచుకుంటూ పోతుండగా, ఈ యుద్ధాన్ని వృద్ధి చేసేలా మద్యం పోస్తోంది. ఇది కేవలం ఉక్రెయిన్కు మద్దతు ఇవ్వడమే కాదుబీ రష్యాను మానసికంగా అణచి పెట్టే వ్యూహం కూడా. నాటో శక్తిని ఈశాన్య యూరోప్ అంతటా విస్తరించి, అక్కడ కొత్త మిలటరీ బేస్లు ఏర్పాటు చేయడం ద్వారా పశ్చిమ దేశాలు తమ సైనిక వ్యాపారాన్ని మరింత దృఢంగా స్థిరీకరిస్తున్నాయి.

ఇక శక్తి ఆధిపత్యం విషయానికి వస్తే, రష్యా ప్రపంచానికి భారీగా న్యాచురల్ గ్యాస్, నాయిలు సరఫరా చేస్తూ ఆధిపత్యం చెలాయిస్తోన్న దేశం. పశ్చిమ దేశాలు దీనిని తట్టుకోలేక, ఉక్రెయిన్ ద్వారా కొత్త శక్తి మార్గాలు అభివృద్ధి చేయాలని చూస్తున్నాయి. కాస్పియన్ సముద్రం నుండి వచ్చే గ్యాస్ పైపులైన్లు, ఉక్రెయిన్ మీదుగా వెళ్ళే మార్గాలు .ఇవన్నీ పశ్చిమ దేశాలకు వ్యూహాత్మకంగా కీలకం. అందుకే వారు ఉక్రెయిన్ను తమ వైపు నిలబడేటట్లు చేయాలనుకుంటున్నారు. ఇది జరిగినట్లయితే, రష్యాను ఉక్కిరిబిక్కిరి చేయగల శక్తిని వారు పొందగలుగుతారు.

ఈ అంతటా చూస్తే, పశ్చిమ దేశాలు ఈ యుద్ధాన్ని ఆపేందుకు కృషి చేయడం కన్నా, దీన్ని తమ రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

ఆయుధ వ్యాపారం ద్వారా డాలర్లు సంపాదించడం, శక్తి మార్గాలపై ఆధిపత్యాన్ని కల్పించుకోవడం, నాటో శక్తిని మరింత బలోపేతం చేయడం ,ఇవన్నీ తాలూకు వ్యూహాలు ఈ యుద్ధం వెనక నడుస్తున్న మౌన ప్రయోజనాలు.

ఈ వ్యూహాల ప్రభావం ఉక్రెయిన్ ప్రజల జీవితం మీద తీవ్రమైన ప్రభావం చూపుతోంది. శాంతి నెలకొనే అవకాశం ఉండగానే, ఉద్దేశపూర్వకంగా ఆయుధాల సరఫరాతో యుద్ధాన్ని పొడగిస్తూ, ఒక దేశాన్ని సంపూర్ణంగా విధ్వంసం చేయడానికి ఈ రాజకీయ వ్యూహాలు కారణమవుతున్నాయి. దీని ప్రభావం కేవలం ఉక్రెయిన్కే కాదు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రతా పరిపాలనలకూ భారీ ప్రభావాన్ని చూపుతోంది.

ఈ యుద్ధం తెచ్చిన విషాదం, వినాశనం, వ్యాపార వంచన, రాజకీయ అహం అన్నీ కలిసి ఉక్రెయిన్ దేశాన్ని ఓ నిస్సహాయ రంగస్థలంగా మార్చేశాయి. రష్యా తన భద్రతా ప్రయోజనాల పేరుతో దాడికి దిగితే, పశ్చిమ దేశాలు మద్దతు పేరుతో వ్యాపార ఆశలను నెరవేర్చుకుంటున్నాయి. ఈ యుద్ధంలో నిజంగా పోతున్నది , ఉక్రెయిన్ ప్రజల భవిష్యత్తు, స్వాతంత్ర్య భావన, శాంతియుత జీవనవిధానం.

పాశ్చాత్య దేశాలకూ, రష్యాకూ తమ తమ రాజకీయ, ఆర్థిక, వ్యూహాత్మక లబ్ధులే ముఖ్యం. కానీ మధ్యలో పడిపోతున్నది ఒక దేశం, ఒక జాతి. ఖనిజ సంపదలు, శక్తి వనరులు, వ్యాపార ప్రయోజనాల కోసం జరుగుతున్న ఈ ఆధునిక దోపిడీపై ప్రపంచం చర్చించాల్సిన అవసరం ఉంది. ఉక్రెయిన్కు సాయం పేరుతో ఇంకో విధంగా దోచుకుంటున్న తీరుపై స్పష్టమైన చైతన్యం రావాలి.

ఈ యుద్ధం మానవత్వాన్ని పరీక్షిస్తున్నది. ఇది రాజకీయంగా ఎవరు గెలిచారన్నది ముఖ్యం కాదు –% మానవతా విలువలు, ప్రజల ప్రాణాలు, దేశాల భవిష్యత్తు నిలబెట్టుకోవడమే నిజమైన విజయం. శాంతి కోసం, ప్రజల పునర్నిర్మాణం కోసం, ఆయుధాల కన్నా మాటలతో సమస్యలు పరిష్కరించాల్సిన సమయం ఇది. ఉక్రెయిన్ ప్రజలకు నైతిక మద్దతు అందించడమే కాదు, వారి భవిష్యత్తు కోసం ప్రపంచం నిజమైన శాంతి దారిని ఎంచుకోవాలి.

# భారత్ పేరు వింటేనే పాక్ కు హడల్



**తేజస్వి**
**హైదరాబాద్**

పహాల్గం దాడితో భారత్ ను దెబ్బ తీసిన పాక్ కు భారీ నష్టం సంభవించింది. ఆపరేషన్ సింధూర్ తో పాక్ కు నష్టం ఊహించని స్థాయి లో జరిగింది. ఎట్టకేలకు పాక్ ప్రధాని షెహ బాజ్ షరీఫ్ మొదటి సారిగా నోరు విప్పారు. భారత్ ప్రయోగించిన బ్రహ్మోస్ పాక్ వైమనిక స్టావరాలకు పెను నష్టం వాటిల్లిందని, దానితో మాకు ఏమి చేయాలో తెలిక మిన్న కుండి పోయాము. వాస్తవానికి భారత్ మా పై దాడి చెస్తే, మేము ప్రతి దాడి చేయాలనుకున్నాం కాని భారత్ మాకంటే వేగిరంగా మాపై దాడి చేసిందని షరీఫ్ పేర్కొనడం గమనార్హం.ప్రశాంతంగా ఉన్న స్థలాన్ని, పర్యాటకుల నెత్తురుతో పాక్ పిరికి చర్యకు పాల్పడింది. పాక్ కు దమ్ము, ధైర్యం ఉంటే తన ప్రతాపం పర్యాటకుల పై కాకుండ భారత్ తోనే ప్రత్యేకంగా చేయాలి. అమాయకుల ప్రాణాలు తీయటం కాదు. దీనికి ప్రతి కార ణం పాక్ అనుభవించింది. ఇప్పుడు మేము భారత్ పై దాడి చేయాలను కునే లోపలే మమ్ములను, మా స్టావరాలను ధ్వ0సం చేసింది అని పాక్ ప్రధాని చేసిన వ్యాఖ్యలు భారత్ అంటే ఏమిటో తెలిసి వచ్చిందేమో. రెండు దేశాల మధ్య అనేక సమస్యలు ఉన్నాయి. వాటిలో కశ్మీర్ సమస్య,ఉగ్రవాదం మొదలైనవి చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలి. ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం కాని, వారితో అంట కాగడం కాని పాక్ చేయరాదు. కాని ఇటీవల పాక్ అణు పరీక్షల వార్షికోత్సవ సభలో పాక్ నేతలు, కరడు గట్టిన టెర్రరిస్టులు ఒక ర్యాలీ లో పాల్గొనడం నివ్వేర పరచింది. ఉగ్ర మూకలకు పాక్ అడ్డా అనే విషయం ప్రపంచ దేశాలు గ్రహిస్తే చాలు. పాక్, వారిని ఎలా వెంటేసుకుని వచ్చిందో అర్ధం అవుతుంది. దీనికభారత్ స్పందించి ఉగ్ర చర్యలు, వాటిని అమలు పరు స్తున్న పాక్, దీనికి వ్యతిరేకంగా కఠినమైన చర్యలు తీసుకోవాలి.

అప్పటి వరకు పాక్తో ఎలాంటి చర్చలకు తావు ఉండదు.పాక్ అణు వార్షిక ర్యాలీ లో లష్కరే స్థాపకుడు సయిద్ కుమారుడు, మరియు తల్హా సయుద్ కూడా పాల్గొని రెచ్చగొట్టే ప్రసంగాలు, భారత్ కు వ్యతిరేకంగా నినాదాలు చేయటం,భారత్ నిశితంగా గమనించింది. దీన్ని బట్టి చూస్తే పాక్ ప్రభు త్వం కు ఉగ్ర వాదులకు అండగా ఉంది అనే విషయం స్పష్ట మవు తోంది. అందుకే భారత్ ఇక జాప్యం చేయకుండా పి. ఓ. కే ను స్వాధీ నం చేసుకోవాలి. ఈ విషయంలో భారత్ రక్షణ మంత్రి రాజ్ నాధ్ పిఓకే భారత్ లో అంతర్భాగం, దాన్ని మేము స్వాధీనం చేసుకుంటాం.

పి ఓ కే ప్రజలు కూడా భారత్లో ఉండాలని అనుకుంటున్నారు. అక్కడి ప్రజలకు భారత్ తో బలమైన అనుబంధం ఉందని, ఏదో ఒక రోజు పి. ఓ. కే భారత్లో కలవటం జరిగి తీరుతుందని తేల్చి చెప్పారు. పాక్ తో ఎప్పుడు చర్చలు జరిగినా ఉగ్రవాద నిర్మూలన, పిఓకే అప్పగించడమే ఈ రెండు అంశాలే ఉంటాయని, ఇందులో మూడో దేశం ప్రమేయం ఉండదని రాజ్ నాధ్ వ్యాఖ్య. పాక్ మొండిగా ప్రవర్తిస్తే మాత్రం ఒంటరి అవుతుంది.ఇప్పటికే భారత పార్లమెంటరీ అఖిల పక్ష ప్రతినిధి బృందాలు విశ్వం లోని కొన్ని దేశాలలో పర్యటించాయి. ఈ బృందాలు పాక్ చేసిన పహాల్గం దాడి, ఆపరేషన్ సింధూర్ ఏ పరిస్థితులలో చేయాల్సి వచ్చిందో ఆయా దేశాల నేతలకు విడమర్చి చెప్పాయి. ఆయా దేశాలు ఉగ్ర వాదా న్ని సహించమని భారత బృందానికి మద్దతు తెలిపాయి. మద్దతు తెలిపిన వాటిలో సి యోర్ర లియోన్, ఇండోనేషియా, దక్షణ ఆఫ్రికా, పనామా, సౌది దేశాలు భారత్ తో కలసి ఉగ్ర వాదాన్ని ఎదుర్కొంటామని, ఉగ్ర చర్యలు దేశాలను అస్థిర పరుస్తాయని, శాంతి భద్రతలు క్షిణిస్తాయని, ప్రగతి కుంటుపడుతుందని, ఆ దేశాల నేతలు, ప్రతినిధులు వక్కా నించారు. భారత్ ఈ విధంగా దేశాలను సమాయత్తం చేయటం తో పాక్ ఆత్మ రక్షణలో పడింది. ఇప్పటికైనా పాక్ ఉగ్ర చర్యలు నిలుపు చేసి, వాటి నిర్మూలనకు కృషి చేస్తే మంచిది. లేకపోతే భారత్ దెబ్బ ఏమిటో చూస్తుంది. ఆపరేషన్ సింధూర్ తో పాక్ ఎలా కకా వికలం అయిందో ఒక గుణపాఠం గా పాక్ గుర్తు ఉండిపోతుంది. భారత్ పేరు చెబితేనే పాక్ హడలి పోయే విధంగా భారత్ చర్యలు ఉంటాయి.కనుక పాక్ ఉగ్ర చర్యలు ఏ రూపాన ఉన్నా సహించమని, వాటిని నిర్మూ లిస్తామని స్పష్టమైన ప్రకటన చేయాలి. ఆ ప్రకటన అంతర్జాతీయ స్థాయి లో అన్ని దేశాలకు చేరాలి. అప్పుడే విశ్వం లోని దేశాలు నమ్ముతాయి. లేకపోతే పాక్ ను ఎవరూ విశ్వసించరు.

# ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ అవసరం

"నిజం చెప్పే స్వరం నిశ్శబ్దమైతే, ప్రజాస్వామ్యం మూగవుతుంది." ఇది ప్రెస్ స్వేచ్ఛ విలువను బలంగా చెబుతోంది.ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువులాంటిది మీడియా. ఇది కేవలం వార్తలు చెప్పడం కాదు.. ప్రభుత్వాలపై పర్యవేక్షణ చేయడం, అధికార దుర్వినియోగాన్ని వెలికి తీసుకోవడం, సామాజిక చర్చలకు వేదిక కల్పించడం వంటి కీలక భాద్యతలు మోస్తుంది. ప్రజల ఆవాజు వెలికితీయడంలో, అలజడి ఉన్న చోట శాంతియుత మార్గం చూపడంలో మీడియా పాత్ర అనన్యసమానమైనది. అందుకే, ఒక సమాజం ఎంత అభివృద్ధి చెందినదిగా కనిపించినా, అక్కడ మీడియా స్వేచ్ఛ లేకపోతే అది వాస్తవానికి వంచనమే.ప్రెస్ స్వేచ్ఛ అనేది ఈ శతాబ్దపు అంశం కాదు. 18వ శతాబ్దంలోనే అమెరికాలోని ఫస్ట్ అమెండ్మెంట్ ద్వారా భావ వ్యక్తీకరణకు స్వేచ్ఛను రాజ్యాంగబద్ధంగా గుర్తించారు. ఫ్రాన్స్లో విప్లవం తర్వాత "డిక్లరేషన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ మ్యాన్" అనే పత్రంలో కూడా స్వేచ్ఛాయుత పత్రిక హక్కులను సమాజానికి ఒక అందమైన వాగ్దానంగా పేర్కొన్నారు. అప్పటి నుండి ఇప్పటి దాకా ప్రపంచవ్యాప్తంగా జర్నలిస్టులు తమ కర్తవ్యంలో భాగంగా సెన్సార్లను, నియంత్రణలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారు. భారతదేశంలో బ్రిటిష్ పాలన సమయంలో పత్రికలు స్వాతంత్ర్య పోరాటానికి శక్తివంతమైన ఆయుధంగా మారాయి. అప్పటినుండి స్వేచ్ఛాయుత పత్రికా విలువను రక్షించేందుకు సాగిన ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.ఈ కాలంలోనూ మీడియా స్వేచ్ఛ పలు ముప్పులకు లోనవుతోంది. కొన్ని దేశాల్లో మీడియా ప్రభుత్వాల పాదసేవకురాలిగా మారింది. అధికారాన్ని ప్రశ్నించే వార్తలపై నిషేధాలు, జర్నలిస్టులపై అక్రమ కేసులు, అరెస్టులు జరగడం మనం చూస్తూనే ఉన్నాం. కొన్నిచోట్ల కార్పొరేట్ మీడియా యాజమాన్యాల హస్తచలనం వల్ల నిజాయితీ గల వార్తలు వెలుగులోకి రావడం మరింత కష్టంగా మారింది. మరోవైపు సోషల్ మీడియా ద్వారా వచ్చిన తప్పుడు వార్తలు, ప్రోపగాండా, అల్గోరిథమిక్ పాక్షికత నిస్పక్షపాత సమాచారాన్ని సవాలుచేస్తున్నాయి. ఈ పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థ మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి.దాదాపు ప్రతి ప్రజాస్వామ్యంలో జర్నలిజం ఒక ప్రధాన నైతిక శక్తిగా నిలుస్తుంది. అధికారం, అక్రమాలు, అధికార దుర్వినియోగాలను వెలికితీసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వాటర్గేట్ స్కాండల్లో వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్టుల పరిశోధన అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ రాజీనామాకు దారి తీసింది. పనామా పేపర్స్ లీక్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న శక్తివంతుల పన్ను దోపిడీలను చాటుగా బయటపెట్టింది. పాకిస్తాన్లో 2021లో జర్నలిస్టు అజాస్ సయ్యద్ చేసిన పండోరా పేపర్స్ కథనం దేశవ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు రేపింది. భారతలో కోబ్రాపోస్ట్ స్టింగ్ ఆపరేషన్ చాలామంది మీడియా సంస్థల ఆదరణాత్మక నైతికతను ప్రశ్నించేలా చేసింది. ఇటువంటి ఉదాహరణలు మీడియా స్వేచ్ఛ ఎందుకు అవసరమో చెప్పే గొప్ప సాక్ష్యాలు. ఇది ఒక సమాజం స్వేచ్ఛ, నైతికత, ప్రజల హక్కుల పరిరక్షణకు అత్యవసరమైన ఆయుధం.

డిజిటల్ యుగంలో మీడియాకు కొత్త సాధనాలు లభించినప్పటికీ, వాటితో పాటు సవాళ్లు కూడా పెరిగాయి. పౌర జర్నలిజం అనే కొత్త ప్రక్రియ ప్రజల చేతుల్లో వార్తా స్వాతంత్ర్యాన్ని పెట్టింది. కానీ అదే సమయంలో ప్రభుత్వాల చేతిలో ఇంటర్నెట్ షట్డౌన్లకు, ఆన్లైన్ పర్యవేక్షణకు, జర్నలిస్టులపై ఆన్లైన్ బెదిరింపులకు కారణమవుతోంది. సామాజిక మాధ్యమాల్లో మహిళ జర్నలిస్టులపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అవమానకర వ్యాఖ్యలు అత్యంత తీవ్రమైన సమస్యగా మారుతున్నాయి. దీనివల్ల అనేక మంది జర్నలిస్టులు ఆత్మస్థైర్యం కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

ప్రపంచమొత్తం మీద మీడియా స్వేచ్ఛ స్థాయిని కొలిచే సంస్థలు.. రిపోర్టర్స్ విత్ఔట్ బార్డర్స్, ఫ్రీడమ్ హౌస్ వంటి సంస్థల ర్యాంకింగ్స్ ప్రకారం నార్వే, స్వీడన్ వంటి దేశాలు మీడియా స్వేచ్ఛలో అగ్రగాములుగా ఉన్నప్పటికీ, పలు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో మీడియా స్వేచ్ఛ తీవ్రంగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో భారతదేశం కూడా తన స్వేచ్ఛను పునఃపరిశీలించుకోవలసిన అవసరం ఉంది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచిక 2025 ప్రకారం, భారత్ 180 దేశాల్లో 151వ స్థానంలో ఉంది, ఇది గత సంవత్సరం కంటే మరింత దిగజారిన స్థితిని సూచిస్తుంది. దేశంలోని మీడియా స్వేచ్ఛ ప్రస్తుతం చాలా సంక్షోభమయమైన పరిస్థితిలో ఉంది. మన దేశం, నేపాల్ (90వ స్థానం), మాల్దీవులు (104), శ్రీలంక (139) కంటే వెనకబడి ఉన్నప్పటికీ.. భూటాన్ (152), పాకిస్తాన్ (158), మయన్మార్ (169), ఆఫ్ఘనిస్తాన్ (175), చైనా (178) కంటే మాత్రం కొంత మెరుగైన స్థితిలో ఉంది. భారతదేశంలో మీడియా స్వేచ్ఛ తగ్గడానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా, మీడియా సంస్థల యజ మాన్యం లో రాజకీయంగా ప్రభావిత వ్యాపారవేత్తలు ఉండటం, ప్రభుత్వాలపై విమర్శలు చేయడాన్ని అడ్డుకోవడం, విమర్శనాత్మక జర్నలిస్టులపై కేసులు పెట్టడం వంటి అంశాలే ప్రధాన కారణాలు. ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలో 70కి పైగా మీడియా సంస్థలను నియంత్రిస్తుండగా, ఈ సంస్థలను చూసే ప్రేక్షకుల సంఖ్య సుమారు 800 మిలియన్లకు చేరింది. 2022లో అదానీ గ్రూప్ ఎన్డీటీవీని స్వాధీనం చేసుకోవడం కూడా దేశంలో మీడియా బహుళత్వం తగ్గడంలో ముఖ్యమైన కారణంగా మారింది. అంతే కాకుండా, బిర్లా గ్రూప్, మహీంద్రా గ్రూప్, టాటా సంస్థలు కూడా వివిధ మీడియా ఛానళ్లు, పత్రికలు, డిజిటల్ ప్లాట్ఫామ్పై తమ ప్రభావాన్ని పెంచుకుంటున్నాయి. ఈ పెద్ద కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వంతో సమన్వయం జరిపి, విమర్శాత్మక కథనాల ప్రచురణను అడ్డుకునే విధంగా చర్యలు తీసుకోవడం చూస్తున్నాం. అందువల్ల, ఒక చేతుల్లో సమాచారంగా ఉన్న మీడియా నియంత్రణ వల్ల ప్రజలకు వాస్తవ సమాచారాన్ని వివిధ కోణాల నుండి అందించడం కష్టమవుతోంది. దీనివల్ల స్వతంత్రత, బహుళ ధోరణి కలిగిన మీడియా వ్యవస్థలో దెబ్బతినడం జరుగుతోంది.

గత రెండేళ్లలో జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, హత్యలు పెరిగాయి. 2023లో మహారాష్ట్ర రత్నగిరిలో జర్నలిస్టు శశికాంత్ వారిషే భూ వివాదంలో హత్యకు గురయ్యారు. 2025 జనవరిలో ఛత్తీస్గఢ్లో జర్నలిస్టు చంద్రకర్ హత్య చేయబడ్డారు. ఈ కేసుల్లో నిందితులు శిక్షించబడకపోవడం మీడియా స్వేచ్ఛ ఎంత అపాయంలో ఉందో తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 2024 సంవత్సరం జర్నలిస్టులకు చాలా ప్రమాదకరంగా మారింది. "కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్" గణాంకాల ప్రకారం, 2024లో 124 మంది జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. వీరిలో ఎక్కువ మంది ఇజ్రాయెల్–గాజా యుద్ధ సమయంలో మరణించారు. గత 30 సంవత్సరాలలో జర్నలిస్టుల హత్యలు అత్యధిక నమోదైన సంవత్సరంగా చెప్పవచ్చు. అలాగే సూడాన్, పాకిస్తాన్, మయన్మార్ లాంటి దేశాల్లో కూడా పత్రికా కార్యకర్తలపై తీవ్ర హింస జరిగింది.యుద్ధాలు, ఆరోగ్య సంబంధిత సంక్షోభాలు, ప్రకృతి విపత్తులు వంటి అత్యవసర పరిస్థితుల్లో మీడియా పాత్ర అసాధారణంగా మారుతుంది. గాజా, సిరియా, ఉక్రెయిన్ వంటి యుద్ధప్రాంతాల్లో జర్నలిస్టులు ప్రాణాలకు పణంగా పెట్టి నిజాలను ప్రపంచానికి తెలియజేస్తున్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పరిస్థితులు అతి భయానకమైనవైనా, నిజాన్ని ప్రపంచానికి తెలియజేయాలన్న బాధ్యతాభావం గర్వించదగినది. కొవిడ్–19 మహమ్మారి సమయంలో కూడా, తమ జీవితాలను పక్కనపెట్టి.. రోగుల గదులు, ఆసుపత్రులు, ఆఖరికి అంత్యక్రియాల ప్రదేశాల వరకు వెళ్లి, సామాన్య ప్రజలెదుర్కొంటున్న కఠిన వాస్తవాలను సమాజానికి చూపించారు. ఊహించలేని భయాలు, వేదనలు మధ్యన కూడా తమ పని తప్పక చేయడం వారి వృత్తిపట్ల నిబద్ధతను చాటిచెబుతుంది. ఈ అత్యంత క్లిష్టమైన సమయంలో జర్నలిస్టులు అందించిన సేవలు మరువలేనివి.ఇలాంటి సమయాల్లో జర్నలిస్టుల మనోబలాన్ని పెంచే సంఘటనలను మనం గుర్తుచేసుకోవాలి. ఎన్ని అవరోధాలు ఎదురైనా నిజాయితీగా వార్తలు వెలికితీసే వారే అసలు ప్రజాస్వామ్య వీరులు. ప్రజల సహకారం, న్యాయమండలుల రక్షణ, అంతర్జాతీయ మీడియా సంస్థల ఐక్యతే ఈ స్వేచ్ఛను కాపాడగలవు. విజిల్ బ్లోయర్లకు రక్షణ కల్పించే చట్టాలు, ఎస్ఎల్ఏపిపి లాంటి కేసులకు వ్యతిరేకంగా శక్తివంతమైన న్యాయ విధానాలు అవసరమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో, స్వతంత్రంగా పనిచేసే మీడియాను రక్షించడం చాలా అవసరం. ప్రజలు నిష్పక్షికమైన, నిజమైన జర్నలిజాన్ని ప్రోత్సహించాలి. అంటే ప్రత్యేకంగా జర్నలిస్టుల రక్షణకు సంబంధించి చట్టాలు తీసుకురావాలి. అంతర్జాతీయ సమాజం కూడా మీడియా స్వేచ్ఛను గౌరవించేలా ప్రోత్సహించాలి. మీడియా స్వేచ్ఛ లేకపోతే ప్రజాస్వామ్యపు ప్రమాదంలో పడుతుంది. ముఖ్యంగా అందరూ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే.. స్వేచ్ఛాయుత మీడియా కేవలం జర్నలిస్టుల కోసమే కాదు.. అది ప్రతి పౌరుని హక్కు, సమాజ అభివృద్ధికి మూలాధారం. ఒక సమాజంలో మీడియా స్వేచ్ఛ తగ్గినప్పుడు, ఆ సమాజం స్వేచ్ఛ కోల్పోయినట్టే. అవినీతి, అక్రమాలు వెలుగులోకి రావు, శక్తివంతుల అక్రమాలు ప్రశ్నించకుండా మౌనంగా మిగిలిపోతాయి. ఒక బాధ్యతగల పౌరునిగా ప్రతివారూ స్వతంత్ర, నిష్పక్షపాత పత్రిక ప్రక్రియను సమర్థించాలి, కాపాడాలి.

0

డా. తారకేశ్వరరావు ఇప్పిలి – అసిస్టెంట్ ప్రొఫెసర్

# బీహార్ పర్యటనలో ప్రధాని మోడీకి బెదిరింపు

### అగంతకుని అరెస్ట్ చేసిన పోలీసులు

పాట్నా: ప్రధాని మోడీ రెండు రోజుల పర్యటన కోసం గురువారం బీహార్ చేరుకున్నారు. అయితే గురువారం భద్రతా సంస్థలకు వాట్సాప్ కాల్ చేసి మోడీని చంపేస్తామంటూ బెదిరింపు వచ్చింది. రంగంలోకి దిగిన భద్రతా అధికారులు.. భాగల్పూర్కు చెందిన సమీర్ రంజన్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడు వేరొక వ్యక్తి మొబైల్ నుంచి బెదిరించినట్లుగా గుర్తించారు. నిందితుడికి ఆస్తి వివాదం ఉండడంతో ఆ వ్యక్తిని ఇబ్బందుల్లోకి నెట్టేందుకు ఈ ప్లాన్ చేసినట్లుగా పోలీసులు గుర్తించారు.

ప్రధాని మోడీ గురు, శుక్రవారాల్లో బీహార్లో పర్యటించారు. భాగల్పూర్ జిల్లా సుల్తాన్గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహేషి గ్రామానికి చెందిన సమీర్ రంజన్.. 71 ఏళ్ల మంతు చౌదరి మొబైల్ ఫోన్ తీసుకుని.. భద్రతా సంస్థలకు ఫోన్ చేసి.. మోడీని చంపేస్తామంటూ బెదిరించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు.. మంతు చౌదరిని విచారించగా తనకేమీ తెలియదని చెప్పాడు. దీంతో మరింత లోతుగా విచారిస్తే.. తన ఫోన్ను రంజన్ ఉపయోగించినట్లుగా తెలిపాడు. దీంతో రంజన్ను అరెస్ట్ చేశారు. మంతు చౌదరితో రంజన్కు ఆస్తి వివాదం ఉంది. ఈ నేపథ్యంలో మంతు చౌదరిని ఇరికించేందుకు ఈ ప్లాన్ చేసినట్లుగా నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేస్తున్నారు. త్వరలో బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలు అప్రమత్తం అయ్యాయి. ఇందులో భాగంగా ప్రధాని మోడీ రెండు రోజులు బీహార్లో పర్యటించారు. శుక్రవారం రోహ్తాస్లోని కరకట్లో రూ.48,520 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టను మోడీ ప్రారంభించారు.





# శత్రువు ఎక్కడున్నా వదిలేదీ లేదు

● ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తాం ● వేడుకున్న శత్రువు ఎలాంటి భ్రమల్లో ఉండకూడదు ● సరళంగా చెబితే, శత్రువు ఎక్కడికైనా భయపడి పారిపోతారు ● ఎక్కడికైనా దూసుకు వెళ్తున్న ఉగ్రవాదాన్ని మట్టు పెడతాం ● చున్నిగంజ్ నుండి కాన్పూర్ సెంట్రల్ వరకు కొత్త భూగర్భ మెట్రో ప్రారంభం ● ఎలివేటెడ్ రైల్ కారిడార్ నిర్మాణం కోసం రూ..1,000 కోట్లు పెట్టుబడి ● వ్యాపారాలను ప్రారంభించాలనుకునే యువ వ్యవస్థాపకులకు ప్రోత్సాహం ● ఉత్తర ప్రదేశ్ కాన్పూర్లో జరిగిన సభలో ప్రధానమంత్రి మోడీ




పాట్నా: ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశం ఎక్కడికైనా దూసుకువెళ్తుందని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కాన్పూర్లో జరిగిన సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, ఈ అభివృఎద్ధి కార్యక్రమం ఏప్రిల్ 24న కాన్పూర్లో జరగాల్సి ఉండగా, పహల్గామ్ దాడి కారణంగా కాన్పూర్ పర్యటన రద్దు చేయాల్సి వచ్చిందని ప్రధాని అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో కాన్పూర్ బిడ్డ శుభం ద్వివేది కూడా ఉగ్రవాదుల క్రూరత్వానికి బలైయ్యాడు. కూతురు ఐష్ణయ బాధను మనమందరం పంచుకోవాలి. ఆపరేషన్ సింధూర్ రూపంలో మన కుమార్తెలు, సోదరీమణుల కోపాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు.

పాకిస్తాన్లోని ఉగ్రవాదుల రహస్య స్థావరాలలోకి చొచ్చుకువెళ్లి, వారిని నాశనం చేశామని ప్రధాని మోదీ అన్నారు. మన సైన్యం ఎంత పరాక్రమం ప్రదర్శించిందంటే, పాకిస్తాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవలసి వచ్చిందన్నారు. ఈ స్వాతంత్ర్య పోరాట భూమి నుండి, భారత సైన్యం ధైర్యసాహసాలకు పదే పదే సెల్యూట్ చేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో వేడుకున్న శత్రువు ఎలాంటి భ్రమలో ఉండకూడదని వునరుద్ఘాటించారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశం మూడు సూత్రాలను నిర్దేశించుకుందని ప్రధాని మోదీ తెలిపారు.

ముందుగా– ప్రతి ఉగ్రవాద దాడికి భారతదేశం తగిన సమాధానం ఇస్తుంది. దాని సమయం, పద్ధతి, పరిస్థితులను మన త్రివిధ దళాలు నిర్ణయిస్తాయి. రెండవది, భారతదేశం ఇకపై అణు బాంబు బెదిరింపులకు భయపడదు. దాని ఆధారంగా ఎవరూ ఎటువంటి నిర్ణయం తీసుకోరు. మూడవది, భారతదేశం ఉగ్రవాదానికి అధిపతిని, ఉగ్రవాదాన్ని పోషించే ప్రభుత్వాన్ని ఒకే దృఎష్టితో చూస్తుంది. పాకిస్తాన్ రాజ్య, రాజ్యేతర శక్తుల ఆటలు ఇక పనిచేయవు. సరళంగా చెప్పాలంటే కాన్పురియాలో, శత్రువు ఎక్కడికైనా భయపడి తరిమివేసేతామని ప్రధాని మోదీ అన్నారు.

ఆపరేషన్ సిందూర్ సమయంలో, భారతదేశ స్వదేశీ ఆయుధాల బలాన్ని, మేక్ ఇన్ ఇండియా సత్తాను ప్రపంచం చూసిందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. మన భారత ఆయుధాలు, బ్రహ్మోస్ క్షిపణి శత్రువుల భూభాగంలోకి ప్రవేశించి విధ్వంసం సృఎష్టించాయి. లక్ష్యాలను నిర్ణయించిన చోట పేలుళ్లు జరిగాయి. స్వావలంబన భారతదేశం అనే సంకల్పం నుండి మనకు ఈ బలం లభించిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.రక్షణ రంగంలో స్వావలంబనలో పెద్ద పాత్ర పోషిస్తుండటం మొత్తం రాష్ట్రానికే గర్వకారణమని ప్రధానమంత్రి అన్నారు. కాన్పూర్లో ఒక పాత ఆయుధ కర్మాగారం ఉన్నట్లుగానే, అటువంటి 7 ఆయుధ కర్మాగారాలను పెద్ద ఆధునిక కంపెనీలుగా మార్చామన్నారు. నేడు దేశంలోనే అతిపెద్ద రక్షణ కారిడార్ ఉత్తరప్రదేశ్లో నిర్మిస్తున్నారు. ఒకప్పుడు అక్కడి నుండి పరిశ్రమలు వలస వస్తున్న సమయంలో, ఇప్పుడు రక్షణ రంగానికి చెందిన పెద్ద కంపెనీలు అక్కడికి వస్తున్నాయని ప్రధాని వెల్లడించారు.

పెద్ద మెట్రో నగరాల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు, అన్ని వనరులు ఇప్పుడు మన కాన్పూర్లో కనిపిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. సరైన ఉద్దేశాలు, దృఎఢ సంకల్పం, మంచి ఉద్దేశాలు కలిగిన ప్రభుత్వం ఉంటే దేశం, రాష్ట్ర అభివృఎద్ధికి ఎంత నిజాయితీగా కృఎషి చేయవచ్చో కాన్పూర్ మెట్రో ఒక నిదర్శనమన్నారు.

ప్రధానమంత్రి మోదీ తన పర్యటన సందర్భంగా కాన్పూర్కు పెద్ద బహుమతిని ఇచ్చారు. 47 వేల 600 కోట్ల రూపాయలకు పైగా విలువైన అభివృఎద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. కాన్పూర్ మెట్రో రైలు ప్రాజెక్టులోని చున్నిగంజ్ నుండి కాన్పూర్ సెంట్రల్ వరకు కొత్త భూగర్భ విభాగాన్ని ప్రారంభించారు. ఈ విభాగంలో 5 కొత్త భూగర్భ స్టేషన్లు (చున్నిగంజ్, బడా చౌరహా, నవీన్ మార్కెట్, నయగంజ్, కాన్పూర్ సెంట్రల్) ఉన్నాయి.

కాన్పూర్ మెట్రో విస్తరణతో, లాల్ ఇమ్లి, జెడ్ స్క్వేర్ మాల్, గ్రీన్ పార్క్ స్టేడియం, పరేడ్ గ్రౌండ్, బుక్ మార్కెట్, సోమ్దత్ ప్లాజా వంటి ముఖ్యమైన ప్రదేశాలు నేరుగా మెట్రోకు అనుసంధానించడం జరుగుతుంది. ప్రస్తుతం, ఐఐటీ కాన్పూర్ నుండి మోతీజీల్ వరకు 9 స్టేషన్లు పనిచేస్తున్నాయి. ఇక అలాగే, ఘటంపూర్లో 660 మెగావాట్ల విద్యుత్ యూనిట్ను, పాంకిలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును కూడా ప్రధాని ప్రారంభించారు.

మౌలిక సదుపాయాలు మరియు కనెక్టివిటీలో ఉత్తరప్రదేశ్ సాధించిన అద్భుతమైన వురోగతిని ప్రముఖంగా ప్రస్తావిస్తూ, రాష్ట్రం గతంలో గుంతలతో నిండిన రోడ్ల గుర్తింపును దాటి చాలా ముందుకు సాగిందని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఉత్తరప్రదేశ్ ఇప్పుడు విస్తృఎతమైన ఎక్స్ప్రెస్వేల నెట్వర్కు ప్రసిద్ధి చెందిందని ఆయన నొక్కి చెప్పారు. ఒకప్పుడు ప్రజలు సాయంత్రం వేళ బయటకు అడుగు పెట్టడానికి ఇష్టపడని ఉత్తరప్రదేశ్లోని రహదారులు ఇప్పుడు 24/7 ప్రయాణికులతో రద్దీగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. కాన్పూర్ ప్రజలు ఈ పరివర్తనను ఎవరికన్నా బాగా అర్థం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు. త్వరలో, కాన్పూర్–లక్నో ఎక్స్ప్రెస్వే లక్నోకు ప్రయాణ సమయాన్ని కేవలం 4045 నిమిషాలకు తగ్గిస్తుందని ప్రధానమంత్రి ప్రకటించారు. అదనంగా, లక్నో మరియు పూర్వాంచల్ ఎక్స్ప్రెస్వే మధ్య ప్రత్యక్ష కనెక్టివిటీ ఏర్పాటు చేయబడుతుంది, అయితే కాన్పూర్–లక్నో ఎక్స్ప్రెస్వే గంగా ఎక్స్ప్రెస్వేకు అనుసంధానిం చబడుతుంది – రెండు దిశలలో ప్రయాణ దూరం మరియు సమయం తగ్గుతుంది. ఫరూఖాబాద్–అన్వర్గంజ్ విభాగంలో సింగిల్–లైన్ రైల్వే ట్రాక్ కారణంగా కాన్పూర్ నివాసితులు చాలా కాలంగా సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఆయన అంగీకరించారు. ప్రయాణికులు 18 రైల్వే క్రాసింగ్లతో ఇబ్బంది పడుతున్నారని, తరచుగా మూసివేతలను ఎదుర్కొంటున్నారని, దీనివల్ల ప్రయాణానికి అంతరాయం కలుగుతుందని ఆయన గుర్తించారు. ఈ ప్రాంతంలో ఎలివేటెడ్ రైల్ కారిడార్ నిర్మాణం కోసం ఛ1,000 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రధానమంత్రి ప్రకటించారు, ఇది ట్రాఫిక్ ప్రవాహాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది, వేగాన్ని పెంచుతుంది మరియు కాలుష్యాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా, ఈ చొరవ కాన్పూర్ ప్రజలకు విలువైన సమయాన్ని ఆదా చేస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

కాన్పూర్ సెంట్రల్ రైల్వే స్టేషన్ యొక్క కొనసాగుతున్న పరివర్తనను శ్రీ మోదీ నొక్కిచెప్పారు, దీనిని ప్రపంచ స్థాయి సౌకర్యంగా అప్గ్రేడ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో, ఈ స్టేషన్ ఆధునిక సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాల పరంగా విమానాశ్రయాన్ని పోలి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. అమృఎత్ భారత్ రైల్వే స్టేషన్ చొరవ కింద ప్రభుత్వం ఉత్తరప్రదేశ్లో 150 కి పైగా రైల్వే స్టేషన్లను అభివృఎద్ధి చేస్తోందని, కనెక్టివిటీ మరియు ప్రయాణీకుల అనుభవాన్ని మరింత

మెరుగుపరుస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో అత్యధిక సంఖ్యలో అంతర్జాతీయ విమానాశ్రయాలు కలిగిన రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ ఇప్పటికే నిలిచిందని నొక్కిచెప్పిన శ్రీ మోదీ, హైవేలు, రైల్వేలు మరియు వాయుమార్గాలలో వురోగతితో, రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృఎద్ధి చెందుతోందని వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ను పారిశ్రామిక అవకాశాల కేంద్రంగా మార్చడానికి ప్రభుత్వం నిబద్ధతను ఆయన వునరుద్ఘాటించారు. స్థానిక పరిశ్రమలు మరియు ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా మేక్ ఇన్ ఇండియాను బలోపేతం చేయడానికి రూపొందించిన మిషన్ మాన్యుఫ్యాక్చరింగ్ను ఈ సంవత్సరం బడ్జెట్లో ఆయన హైలైట్ చేశారు. కాన్పూర్ వంటి నగరాలు ఈ చొరవ వల్ల గణనీయంగా ప్రయోజనం పొందుతాయని మోదీ వ్యాఖ్యానించారు. కాన్పూర్ పారిశ్రామిక బలం చారిత్రాత్మకంగా దాని ఎంఎస్ ఎంఈ లు మరియు చిన్న తరహా పరిశ్రమల ద్వారానే నడిచిందని ఆయన అంగీకరించారు. ఈ పరిశ్రమల అంచనాలను అందుకోవడానికి, వాటి వృఎద్ధి మరియు స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని ఆయన నొక్కి చెప్పారు.

ఎంఎస్ ఎంఈరంగంలో పరివర్తనను హైలైట్ చేస్తూ, గతంలో చిన్న వ్యాపారాలను విస్తరణను నిరుత్సాహపరిచే విధంగా నిర్వచించారని పేర్కొంటూ, ప్రభుత్వం ఈ నిర్వచనాలను సవరించిందని, వృఎద్ధిని ప్రోత్సహించడానికి టర్నోవర్ మరియు స్కేలింగ్ పరిమితులను పెంచిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. తాజా బడ్జెట్ ఎంఎస్ ఎంఈ ల పరిధిని మరింత విస్తరించిందని, వాటికి అదనపు మినహాయింపులు ఇచ్చిందని ఆయన ప్రకటించారు. గతంలో ఎంఎస్ ఎంఈ లకు క్రెడిట్ లభ్యత ఒక పెద్ద సవాలుగా ఉందని ప్రధానమంత్రి అంగీకరించారు. అయితే, గత పదేళ్లలో, ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అనేక నిర్ణయాత్మక చర్యలు తీసుకుందని ఆయన హైలైట్ చేశారు. తమ వ్యాపారాలను ప్రారంభించాలనుకునే యువ వ్యవస్థాపకులు ఇప్పుడు ముద్ర యోజన ద్వారా తక్షణ ఆర్థిక సహాయం పొందుతున్నారని ఆయన గుర్తించారు. అదనంగా, క్రెడిట్ గ్యారెంటీ పథకం ద్వారా చిన్న మరియు మధ్య తరహా సంస్థలు ఆర్థికంగా బలోపేతం అవుతున్నాయి. ఈ సంవత్సరం బడ్జెట్లో ఎంఎస్ ఎంఈ రుణ హామీలను ఛ20 కోట్లకు పెంచామని ప్రధానమంత్రి పేర్కొంటూ, అంతేకాకుండా, ల వృఎద్ధికి తోడ్పడటానికి ఛ5 లక్షల వరకు పరిమితితో క్రెడిట్ కార్డులను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రక్రియలు మరియు నిబంధనలను సరళీకృఎతం చేయడం ద్వారా ప్రభుత్వం ఎంఎస్ ఎంఈ లు మరియు కొత్త పరిశ్రమలకు వ్యాపార అనుకూల వాతావరణాన్ని చురుగ్గా సృఎష్టిస్తోందని ఆయన నొక్కి చెప్పారు. కాన్పూర్లోని సాంప్రదాయ తోలు మరియు అల్లిన వస్తువుల పరిశ్రమలు 'వన్ డిస్ట్రిక్ట్, వన్ ప్రొడక్ట్' వంటి కార్యక్రమాల ద్వారా సాధికారత పొందుతున్నాయని కూడా ప్రధానమంత్రి నొక్కి చెప్పారు. ఈ ప్రయత్నాలు కాన్పూర్కు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా ఉత్తరప్రదేశ్ అంతటా జిల్లాల మొత్తం పారిశ్రామిక అభివృఎద్ధికి దోహదపడతాయని ఆయన వ్యాఖ్యానించారు. ఉత్తరప్రదేశ్ పెట్టుబడులకు అపూర్వమైన మరియు సురక్షితమైన వాతావరణాన్ని సృఎష్టించిందని నొక్కి చెబుతూ, పేదల కోసం సంక్షేమ పథకాలు పారదర్శకతతో అమలు చేయబడుతున్నాయని, సమర్థవంతంగా క్షేత్ర స్థాయిలో అమలు చేయబడుతుందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. మధ్యతరగతి ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రభుత్వం నిబద్ధతను వునరుద్ఘాటించారు, పరిపాలన వారికి దృఎఢంగా ఉందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్ ఛ12 లక్షల వరకు ఆదాయాన్ని పూర్తిగా పన్ను రహితంగా చేసిందని, లక్షలాది మధ్యతరగతి కుటుంబాలకు కొత్త విశ్వాసం మరియు ఆర్థిక బలాన్ని తీసుకువస్తుందని ఆయన ప్రకటించారు. ప్రభుత్వం సేవ మరియు అభివృఎద్ధి పట్ల తన నిబద్ధతతో వేగంగా అభివృఎద్ధి చెందుతుందని ప్రధానమంత్రి వునరుద్ఘాటిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఇజ్రాయెల్ తన వైఖరి మార్చుకోవాలి

### ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ హెచ్చరిక



ఫ్రాన్స్ : ఇజ్రాయెల్పై మిత్ర దేశం ఫ్రాన్స్ స్వరం మారింది. ఇజ్రాయెల్కు వ్యతిరేకంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ గళం విప్పారు. గాజా పట్ల ఇజ్రాయెల్ తన వైఖరి మార్చుకోవాలని సూచించారు. కచ్చితంగా పాలస్తీనా దేశం ఉండాల్సిందేనని మాక్రాన్ తేల్చి చెప్పారు. ఇక గాజా పట్ల ఇజ్రాయెల్ అనుసరిస్తున్న విధానాన్ని తప్పుపట్టారు. గాజాలో మానవీయ సాయాన్ని అడ్డుకోవడం భావ్యం కాదని.. ఇలాగైతే టెల్ అవీవ్పై కఠిన వైఖరి అవలంభించాల్సి వస్తోందని ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వార్నింగ్ ఇచ్చారు. రెండు దేశాల సిద్ధాంతానికి ఫ్రాన్స్ కట్టుబడి ఉందని తేల్చిచెప్పారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్తో కలిసి మాట్లాడుతుండగా మాక్రాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్.. ఇటీవల కాలంలో ఇజ్రాయెల్కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. పాలస్తీనాకు మద్దతుగా కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. కచ్చితంగా పాలస్తీనా దేశం ఉండాల్సిందేనని మాక్రాన్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఇజ్రాయెల్కు ఆగ్రహానికి తెప్పించాయి. అంతేకాకుండా జూన్ 17–20 తేదీల్లో ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాలస్తీనా ఏర్పాటుకు సౌదీ అరేబియాతో కలిసి ఫ్రాన్స్ రోడ్మ్యాప్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా ఇప్పటికే అడుగులు పడుతున్నట్లు సమాచారం.

ఇదిలా ఉంటే తాజాగా అమెరికా సాయంతో ఇజ్రాయెల్.. హమాస్కు కొత్త ప్రతిపాదన పెట్టింది. 60 రోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరిస్తూ బందీలను విడుదల చేయాలని హమాస్ ముందు ప్రతిపాదన పెట్టగా తిరస్కరించింది. అమెరికా ప్రతిపాదన పూర్తి వ్యతిరేకంగా ఉందని.. కేవలం బందీల విడుదల కోసమే ప్రతిపాదన ఉందని.. కానీ యుద్ధం ముగింపునకు మాత్రం ఎలాంటి చర్చలు జరపలేదని హమాస్ నేత మీడియాకు వెల్లడించారు. అందుకే అమెరికా ప్రతిపాదనను తిరస్కరించినట్లు హమాస్ తెలిపింది.

# దేశ రాజధానిలో వేగంగా విస్తరిస్తున్న కరోనా!



దేశంలో కరోనా వేగం క్రమంగా పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. కోవిడ్ సోకిన వారి సంఖ్య 1000 దాటింది. రాజధాని ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్, కర్ణాటక, కేరళ సహా అనేక రాష్ట్రాల్లో కేసులు నమోదవుతున్నాయి. సోమవారం వరకు ఉన్న డేటా ప్రకారం.. ఢిల్లీలో 104 మంది సోకినట్లు సమాచారం. గురుగ్రామ్లో శుక్రవారం ముగ్గురు కొత్త రోగులను గుర్తించారు. గత 10 రోజుల్లో నగరంలో 16 మందికి కరోనా సోకింది. సోమవారం సెక్టార్–53, సెక్టార్–24, సెక్టార్–83కు చెందినవారికి కరోనా నిర్ధారణ అయింది. ఢిల్లీలో కరోనా గురించి ముఖ్యమంత్రి రేఖ గుప్తా మాట్లాడుతూ.. ఢిల్లీలోని ఆసుపత్రిలో 19 మంది కోవిడ్ రోగులు చేరారని చెప్పారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఢిల్లీ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, ఆసుపత్రులు సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రి లోక్ నాయక్ జైప్రకాష్ ఆసుపత్రిలో అన్నారు.అయితే కోవిడ్ 19 ఇంకా ప్రజలు ఆందోళన చెందాల్సిన దశకు చేరుకోలేదు. ప్రభుత్వం ప్రతి పరిస్థితికి సిద్ధంగా ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గత వారం 24 మంది రోగులు నయమయ్యారని అధికారులు తెలిపారు. ఆసుపత్రులకు పడకలు, మందులు, ఆక్సిజన్ లభ్యతను నిర్ధారించుకోవాలని ప్రభుత్వం కోరింది.

ఢిల్లీకి ఆనుకొని ఉన్న నోయిడాలో కూడా కరోనా వ్యాప్తి చెందడం ప్రారంభించింది. ఇక్కడ యాక్టివ్ రోగుల సంఖ్య 19కి చేరుకుంది. ఇందులో 11 మంది మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. ఆరోగ్య శాఖ కాంటాక్ట్ ట్రేసింగ్, ప్రయాణ చరిత్రను దర్యాప్తు చేయడంలో నిమగ్నమై ఉంది. మాస్కులు, శానిటైజర్లు వాడాలని వైద్యులు చెబుతున్నారు. రద్దీగా ఉండే చికిత్సా కేంద్రాలకు వెళ్లడం మానుకోండి.

# వైభవ్ సూర్యవంశీతో ప్రధాని మోడీ ముచ్చట్లు




పాట్నా: యువ క్రికెట్ కెరటం, చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీతో ప్రధాని నరేంద్ర మోదీ ముచ్చటించిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈరోజు(శుక్రవారం, మే 30వ తేదీ) ప్రధాని నరేంద్ర మోదీ బీహార్ పర్యటనలో భాగంగా పాట్నా ఎయిర్ పోర్ట్ లో కలిసిన వైభవ్ సూర్యవంశీతో సరదాగా మాట్లాడారు. తొలుత వైభవ్ సూర్యవంశీని ఆప్యాయంగా పలకరించిన మోదీ..క్రికెట్ కు సంబంధించిన విషయాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. పాట్నా ఎయిర్ పోర్ట్ లో మోదీని కుటుంబ సభ్యుల సమక్షంలో వైభవ్ సూర్యవంశీ కలిశారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా వెల్లడించారు మోదీ. వైభవ్ సూర్యవంశీ భవిష్యత్ ప్రయత్నాలన్నీ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అతడు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. నా ఆశీస్సులు అతడికి ఎప్పుడూ ఉంటాయి అని మోదీ పేర్కొన్నారు.ఇదిలా ఉంచితే, వైభవ్ సూర్యవంశీ ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు. ఐపీఎల్ లో అరంగేట్రం ద్వారా సంచలన బ్యాటింగ్ తో మెరుపులు మెరిపిస్తున్న 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ.. ఒక్కసారిగా స్టార్ డమ్ తెచ్చుకున్నాడు. ఈ సీజన్ లో రాజస్తాన్ రాయల్స్ కు ప్రాతినిధ్యం వహించడం ద్వారా వైభవ్ సూర్యవంశీ తెరపైకి వచ్చాడు.

# పాక్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే!

● ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బ అలాంటిది ● కోలుకోవటానికి ఏళ్లు పట్టే అవకాశం ● పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో ఆ దేశం లేదు ● జమ్మూ కశ్మీర్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన ● భద్రతా దళాల ప్రశంసలు – దాడులలో నష్టపోయిన కుటుంబాలకు పరామర్శ

న్యూఢిల్లీ : పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాల కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు కురిపించారు. ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్వర్కు కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్లో పర్యటించిన ఆయన.. బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు.

ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని వునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుంది అని అమిత్ షా పేర్కొన్నారు.

బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు.

త్వరలో ప్యాకేజీ..

జమ్మూ కశ్మీర్లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీవల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటుంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడి స్థానికులతో మాట్లాడారు.



# భారత్ – పాక్ జల వివాదం

● గాజా సంక్షోభం లాంటిది ● పాక్ పీఎం రెచ్చగొట్టే వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్(తో భారత్ చేతిలో చావుదెబ్బలు తిన్నా.. ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆ దేశ ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్న విషయం ప్రపంచానికి బహిర్గతమయినా పాక్ వక్రబుద్ధి మార్చుకోవడం లేదు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్పై భారత్ తీసుకున్న కఠిన చర్యల్లో భాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం దాయాది దేశానికి మింగుడుపడటం లేదు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ అంశానికి ఒక వివాదాస్పద పోలిక జోడించడం ద్వారా రెచ్చగొట్టే ప్రకటన చేశారు. ఇండియాతో తలెత్తిన జల వివాదాన్ని గాజాలోని మానవతా సంక్షోభం తో పోల్చారు. ఇస్లామాబాద్పై నీటిని ఆయుధంగా న్యూఢిల్లీ మలుచుకుంటోందని ఆరోపించారు. తజకిస్థాన్లోని దుషాన్బేలో 'గ్లేసియర్ ప్రిజర్వేషన్'పై జరిగిన అంతర్జాతీయ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఆయుధ దాడులతో గాజా ఇవాళ తీవ్ర కరవుకాటకాల్లో చిక్కుకుని మానవతా సంక్షోభాన్ని చవిచూస్తోందని, అది చాలదన్నట్టుగా కొత్తగా నీటిని ఆయుధంగా మలుచుకునే పరిస్థితి ఇప్పుడు కళ్లముందు కనిపిస్తోందని షెహబాజ్ వ్యాఖ్యానించారు. బెదిరింపులకు ఒక ఆయుధంగా నీటిని మలచుకునేందుకు ఇండియా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. నీటి ఒప్పందంపై ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడతాయన్నారు. న్యూఢిల్లీ 'రెడ్లైన్'ను అతిక్రమించడాన్ని తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.కాగా, పాక్ చేస్తున్న ఆరోపణలను న్యూఢిల్లీ ఇప్పటికే కొట్టివేసింది. దశాబ్దాలుగా సరిహద్దు ఉగ్రవాదానికి పాల్పడుతూ 1960 ఒప్పందం స్ఫూర్తిని పాక్ ఉల్లంఘించిందని స్పష్టం చేసింది. సింధూ జాలాలు భారత్వేనని, మనదేశానికి చెందినవి ఇక్కడే ఉంటాయని, వాటిని దేశ ప్రయోజనాలకే వినియోగిస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర ఇటీవల స్పష్టం చేశారు.




# అమెరికా ఆదాయానికి భారీగా కోత!

వాషింగ్టన్ : విదేశీ విద్యార్థులకు వీసాలంటేనే చిర్రెత్తిపోతున్నారు అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్. రోజుకో రీతిలో ఆ వీసాలకు ఎసరు పెట్టేందుకు ఆలోచనలు చేస్తున్నారు. ఇప్పటికే అనేక మార్గాల్లో విదేశీ విద్యార్థుల సంఖ్యకు కోత పెట్టేందుకు చర్యలు చేపట్టిన ట్రంప్.. ఇప్పుడు వర్సిటీల్లో 15 శాతం పరిమితిని విధిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు సోషల్మీడియాలో క్లీన్చిట్ ఉంటేనే అమెరికాకు ఎంట్రీ ఉంటుందని ఇప్పటికే ప్రకటించింది అమెరికా ప్రభుత్వం.ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే వీసా కట్..క్లాస్లకు బంక్ కొడితే వీసా కట్.. సోషల్ మీడియాలో వ్యతిరేకంగా పోస్ట్ పెడితే వీసా కట్.. ఇలా అమెరికాలో విదేశీ విద్యార్థులను తగ్గించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు అధ్యక్షుడు ట్రంప్. ఇతర దేశాల నుంచి చదువు కోసం వస్తున్న విద్యార్థులు అమెరికాలో సమస్యలు సృఎష్టిస్తున్నారన్న ట్రంప్.. హార్వర్డ్ యూనివర్సిటీతో పాటు ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో విదేశీ విద్యార్థులపై 15 శాతం పరిమితి విధిస్తామని స్పష్టం చేశారు. విదేశీ విద్యార్థులు కారణంగా స్థానిక అమెరికన్ విద్యార్థులు మెరుగైన విద్యను పొందలేకపోతున్నారని మండిపడ్డారు. దేశ వ్యతిరేక భావజాలానికి కొన్ని వర్సిటీలు కేంద్రంగా మారుతున్నాయని ఆరోపించారు. అందుకోసమే విద్యార్థుల వీసాలపై పరిమితి విధిస్తామని స్పష్టం చేశారు. అమెరికాలోని కొన్ని యూనివర్సిటీల ఆవరణల్లో ఇటీవల పాలస్తీనాకు మద్దతుగా పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని ట్రంప్ సర్కారు విదేశీ విద్యార్థులపై ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలోనే పలు కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది.అమెరికాలో ప్రస్తుతం 11 లక్షలకు పైగా విదేశీ విద్యార్థులు ఉన్నారు. వీరిలో 3 లక్షల మంది భారతీయ విద్యార్థులే. ట్రంప్ తీసుకుంటున్న వరుస నిర్ణయాలతో ఇప్పటికే అక్కడ ఉన్న విద్యార్థులతో పాటు అమెరికాలో చదవాలని ప్రణాళికలు వేసుకుంటున్న విద్యార్థులకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి. అమెరికాలో చదువు కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్ను ఇప్పటికే తాత్కాలికంగా నిలిపివేసింది అమెరికా ప్రభుత్వం. దాంతో పాటు సోషల్ మీడియా వెట్టింగ్ను తెరపైకి తెచ్చింది. అమెరికాలో చదువుకోవడానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను క్షుణంగా పరిశీలిస్తారు. ఆ తర్వాతే వారికి వీసా మంజూరు చేస్తారు. అప్పటివరకు విద్యార్థులకు వీసా ఇంటర్వ్యూ అపాయింట్మెంట్లను నిలిపివేశారు. దరఖాస్తుదారులలో విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, గెస్ట్ స్పీకర్లు, పర్యాటకులు కూడా ఉన్నారు. కానీ వారికి మాత్రమే పరిమితం కాదని తెలుస్తోంది.సోషల్ మీడియా వెట్టింగ్ విదేశీ విద్యార్థుల వీసా ప్రక్రియపై పెను ప్రభావం చూపనుంది. దీంతో అమెరికా యూనివర్సిటీలపై ఆర్థికంగానూ భారం పడనుంది.



# నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ సిబ్బంది

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: విధి నిర్వహణలో టీజీఎస్ఆర్టీసీ సిబ్బంది తమ నిజాయితీని నిరూపించుకున్నారు. బస్సుల్లో పోగొట్టుకున్న రూ.19 లక్షల విలువైన వస్తువులతో కూడిన బ్యాగ్లను ప్రయాణికులకు అందజేసి.. మానవత్వం చాటుకున్నారు. ఈ నెల 25న సూర్యాపేట–హైదరాబాద్ మార్గంలో వెళ్తున్న బస్సులో ఒక ప్రయాణికురాలు తన బ్యాగ్ను మరిచిపోయారు. బస్సు సూర్యాపేట బస్ స్టేషన్కు చేరుకోగానే ఆ బ్యాగ్ను కండక్టర్ కె.అంజయ్య, డ్రైవర్ యాకుబ్ పాషా గుర్తించారు. అందులో రూ.6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ ఉన్నాయి. వెంటనే వారు బ్యాగ్ను సూర్యాపేట డిపోలో అప్పగించారు. ఆర్టీసీ అధికారుల సమక్షంలో ఆ బ్యాగ్ను ప్రయాణికురాలికి అందజేశారు. ఇంకొక ఘటనలో.. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్సులో ఒక ప్రయాణికురాలు రూ.8 లక్షల విలువైన బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగ్ను మరిచిపోయారు.
ఈ నెల 15న బస్సు ఎయిర్పోర్ట్ నుంచి లింగంపల్లికి వస్తుండగా అల్విన్ క్రాస్ రోడ్ వద్ద ఆ బ్యాగ్ను డ్రైవర్ ముబిన్ గుర్తించారు. దానిని మియాపూర్–2 డిపో అధికారులకు హ్యాండోవర్ చేశారు. మరోక ఎయిర్ పోర్ట్ బస్సులో శిల్పారామం వద్ద ఒక ప్రయాణికుడు బ్యాగ్ను మరిచిపోయారు. అందులో రూ.3.50 లక్షల నగదు, 2 బంగారు గాజులు, ఒక ల్యాప్ టాప్.. మొత్తం 5 లక్షల విలువైన వస్తువులు ఉన్నాయి. దానిని డ్రైవర్ రమేశ్ గుర్తించి.. అధికారుల సమక్షంలో ప్రయాణికుడికి అందజేశారు. ఈ నెల 25న జరిగింది ఘటన. మానవత్వం చాటుకున్న సూర్యాపేట, మియాపూర్–2 డిపోలకు చెందిన సిబ్బంది కె.అంజయ్య, డ్రైవర్లు యాకుబ్ పాషా, ముబీన్, రమేశ్లను టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అభినందించారు. వారందరిని హైదరాబాద్ బస్ భవన్కు పిలిపించుకుని ఉన్నతాధికారులతో కలిసి ఆయన సన్మానించారు. మూడు వేర్వేరు ఘటనల్లో ప్రయాణికులు పోగొట్టుకున్న రూ. 19 లక్షల విలువైన బ్యాగ్ లను ప్రయాణికులకు అందజేయడం ఆర్టీసీ సిబ్బంది నిజాయితీకి నిదర్శమన్నారు.
ఆర్టీసీ సిబ్బంది ఒకవైపు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే.. సేవాభావం కలిగి ఉండటం గొప్పవిషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ముని శేఖర్, వెంకన్న, సీటీఎం (కమర్షియల్) శ్రీధర్, సీపీఎం ఉషాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు బాగుంటే.. దేశం బాగుంటుంది

● ఆయిల్ ఫాం సాగుపై రైతులు దృష్టి సారించాలి ● మంత్రి తుమ్మల కూడా ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారు
● మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు వేయాలి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః రైతులు బాగుంటేనే దేశం బాగుంటుదని, మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు వేయాని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పోతారం ఎస్ శుభం గార్డెన్స్ లో ఆయిల్ ఫాం సాగు మరియు విస్తరణ పై రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు కాగా.. తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి ,జిల్లా కలెక్టర్ మను చౌదరి,అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫాం సాగు పై దృష్టి సారించాలి అన్నారు. 5 ఎకరాలు ఉన్న వారు మీకు నచ్చిన పంట వేసుకోండి ఐదు ఎకరాల పైన ఉన్నవారు ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయిల్ ఫాం సాగు చేయండి. ఆయిల్ ఫాం ద్వారా లాభాలు వస్తున్నాయి. వరి,పత్తి,మామిడి,మిరప ఏ పంటలు వేసిన ఇబ్బందులు వస్తున్నాయి. ఇటీవల ఋతుపవనాలు ముందు వచ్చి మార్కెట్ యార్డులో పంట నష్టం జరిగింది. మామిడి పంటలు వడగండ్ల వానలు పడి పంట నష్టం జరిగింది. పత్తి ,మొక్కజొన్న ప్రకృతి వైపరీత్యం లో అనేక పంటలు నష్టం జరుగుతున్నాయి. కొన్ని పంటలు దొంగలు ,కోతుల బాధలు ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాల్లో,దొంగలు కోతుల బాధలు లేకుండా పంటలు రక్షించుకునే అంశంలో ఆయిల్ ఫాం ముందుంటుంది. 200 ఎకరాల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారు. మేము వ్యవసాయమే చేస్తున్నాం. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. బలవంతంగా ఆయిల్ ఫాం పెట్టమని చెప్పడం లేదు.. పెడితే లాభాలు ఉంటాయి. ఎకరాకు 42 వేలు సబ్సిడీ నాలుగు సంవత్సరాల వరకు వస్తున్నాయి. నాలుగవ సంవత్సరం నుండి 60 వేల నుండి లక్షా యాభై వేల వరకు వస్తున్నాయి. ఆయిల్ ఫాం పండించిన తరువాత మార్కెటింగ్ ఇబ్బందులు లేవు. గత ప్రభుత్వం ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ తెస్తే మా ప్రభుత్వం దానిని పూర్తి చేసింది.
రైతులకు బాగు చేయాలనే మా ఎజెండా .. త్వరలోనే ఫ్యాక్టరీ ప్రారంభం చేస్తాం. హుస్నాబాద్ కేంద్రంగా ఆయిల్ కొనుగోలు చేస్తాం. రైతు ప్రభాకర్ రావు 20 ఎకరాల ఆయిల్ ఫాం వేసి ఆదర్శంగా నిలిచారు. మీకు పంట దిగుబడు ఎక్కువ వచ్చేలా చేస్తున్నాం. ఆయిల్ ఫాం క్వింటాలు కు ఏడు వేలకు పెంచాం. వ్యవసాయ శాఖ అధికారులు , హార్టికల్చర్ ,పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ రైతులకు మోటివేట్ చేయాలి .ఖమ్మం జిల్లాకు మించి మన దగ్గర ఆయిల్ ఫాం వేయాలి. ఆయిల్ ఫాం ఉత్పత్తి హుస్నాబాద్ కేంద్రంగా పెంచండి. ఒకసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుంది.. ఆయిల్ ఫాం అత్యధికంగా మనం దిగుమతి చేసుకుంటుంది..ఆయిల్ ఫాం ను ప్రోత్సహించండి. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల కోసం భూసేకరణ జరుగుతుంది.త్వరలోనే పూర్తి చేస్తాం. ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది..పంటలకు నీళ్లు ఇచ్చే బాధ్యత నాది. న్యాయపరమైన అంశాలు అధిగమిస్తున్నాం. మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు వేయాలి. హుస్నాబాద్ మెట్ట ప్రాంతంలో ఆయిల్ ఫాం వేస్తే మంచి అవకాశం. హుస్నాబాద్ ప్రాంత రైతులకు అండగా ఉందాం..వ్యవసాయం లో రైతులను చైతన్యం చేద్దాం. హుస్నాబాద్ భూముల్లో తొండలు గుడ్లు పెట్టడం కాదు బంగారం పండేలా చేద్దాం. మార్కెట్ యార్డులో మూడు రోజుల పాటు యంత్రాల ప్రదర్శన ,సాంకేతిక అవగాహన సదస్సు జరుగుతుంది. క్షేత్ర స్థాయిలో సాంకేతిక వ్యవసాయం చేయడం లో మీకు మించిన వాళ్ళు లేరు. మూడు రోజుల వ్యవసాయ అవగాహన సదస్సులో పాల్గొనాలని మంత్రి పొన్నం సూచించారు.

# ఉద్యోగులు అలసత్వం వీడాలి

● ఎస్ఎల్బీసీ ప్రమాదం దురదృష్టకరం
● అత్యాధునిక టెక్నాలజీతో త్వరలో పనులు ప్రారంభిస్తాం
● మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: ఉద్యోగులు అలసత్వం లేకుండా పనిచేయాలని.. పాలనలో గాడితప్పితే సహించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి హెచ్చరించారు. తమ ప్రభుత్వంలో అధికంగా వరి ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని ప్రకటించారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని స్పష్టంచేశారు. శుక్రవారం సూర్యాపేటలో మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. రేషన్లో బియ్యంతో సహా నిత్యావసరాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఐదేళ్లలో ఉమ్మడినల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం దురదృష్టకరమని...అత్యాధునిక టెక్నాలజీతో త్వరలో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. డెన్మార్క్ లేటెస్ట్ పరిజ్ఞానంతో ఎస్ఎల్బీసీ పనులు మొదలు పెడతామని అన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఉదయ సముద్రం పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆపేశారని మండిపడ్డారు. దేవాదుల ఫేస్2 ద్వారా తుంగతుర్తికి గోదావరి జలాలు అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే కాళేశ్వరం మేడిగడ్డ కూలిందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది కాళేశ్వరం నీళ్లు లేకుండానే ఎక్కువ వరి పంట పండించామని మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి పేర్కొన్నారు.



# ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం

● ఒక ఆదివాసి బిడ్డగా నాకు ఆకలి బాధ తెలుసు ● అందుకే ఎక్కడ ఫుడ్ గ్యాప్స్ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం
● తెలంగాణలో విద్య, వైద్యం, పౌష్టికాహారం కోసం కృషి చేస్తున్న సర్కార్ ● కుటుంబ పరిస్థితులపై సెస్ సర్వే చేయడం అభినందనీయం ● సర్వే నివేదికలు విధాన రూపకల్పనలో ప్రభుత్వానికి ఉపయోగం ● క్షేత్రస్థాయి అధ్యయనాల వల్ల ప్రభుత్వ విధానాల్లో లోటుపాట్లు ఉంటే సవరించు కోవచ్చు ● మంత్రి. డా.ధనసరి అనసూయ (సీతక్క)

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిఃతెలంగాణలో ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి, డా.ధనసరి అనసూయ(సీతక్క) పేర్కొన్నారు. బేగంపేటలోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ ప్రాంగణంలో వారు చేపట్టిన యంగ్ లైవ్స్ రౌండ్ – 7 సర్వే నివేదికను విడుదల చేసిన మంత్రి సీతక్క. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, నేర్చుకునే సామర్థ్యం, పని, కుటుంబ పరిస్థితుల పై సెస్ సర్వే చేయడం అభినందనీయం అని తెలిపారు. సర్వే నివేదికలు విధాన రూపకల్పనలో ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయి. క్షేత్రస్థాయి అధ్యయనాల వల్ల ప్రభుత్వ విధానాల్లో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించు కోవచ్చు. తెలంగాణలో విద్య, వైద్యం, పౌష్టికాహారం కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. పాఠశాలల్లో ప్రభుత్వ హాస్టల్లలో మెరుగైన విద్యతోపాటు, మెరుగైన భోజన సదుపాయాలను కల్పిస్తున్నాం. సరైన పౌష్టికాహారం లేకపోతే విద్యార్థులు విద్య మీద దృష్టి సారించలేకపోతున్నారు. ఒక ఆదివాసి బిడ్డగా నాకు ఆకలి బాధ తెలుసు. అందుకే ఎక్కడ ఫుడ్ గ్యాప్స్ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నా ము. అమ్మాయిల్లో రక్తహీనతను నివారించేందుకు పోషకాలతో కూడిన చిక్కిల పంపిణీ పథకాన్ని ప్రారంభించాము. సెస్ నిర్వహిస్తున్న సర్వేలకు, అధ్యయనాలకు మా ప్రభుత్వం సహకారం పూర్తిస్థాయిలో ఉంటుంది. మీరు ఇచ్చే వాస్తవాల ప్రాతిపదికన ప్రజా సంక్షేమం కోసం మరిన్ని పథకాలు తీసుకొస్తాం. సర్వేలు కేవలం సర్వేల కోసమే జరగ కూడదు. ప్రజల సమస్యలు, అభివృద్ధి ఆకాంక్షలు, విధానపరమైన లోటుపాట్లు తెలిపేలా సర్వేలు జరగాలి. వాస్తవాల ప్రాతిపదికన రూపొందిన సర్వేలను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి పథకాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కాళేశ్వరం కమిషన్ ఏర్పాటుపై కేసీఆర్ సమీక్ష

సుమారు మూడున్నర గంటలపాటు సాగిన సమావేశం



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ఎర్రవెల్లి ఫాంహౌస్లో కేసీఆర్, హరీష్రావు భేటీ ముగిసింది.. సుమారు మూడున్నర గంటలపాటు సమావేశం కొనసాగింది. కాళేశ్వరం కమిషన్ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు జరిగిన విచారణపై కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. కేవలం రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం విచారణ కమిషన్ ఏర్పాటు చేశారని కేసీఆర్ ఆరోపణలు చేశారు. జూన్ 5న కేసీఆర్, జూన్ 9న హరీష్ రావు కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణలో వినిపించాల్సిన వాదనలు, వివరణలపై చర్చలు జరిపారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ (ఎన్డీఎస్ఏ) ఇచ్చిన రిపోర్టును నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ తప్పు పట్టడంపై చర్చించారు. ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బ్యారేజీపై రిపోర్ట్ ఎలా ఇస్తారన్న ఎల్ అండ్ టీ సంస్థ ప్రశ్నని కమిషన్ ఎదుట ప్రస్తావించాలని నిర్ణయించారు. నిర్మాణ సంస్థ లేఖతో ఎన్బీఎస్ఏ నివేదికలో డొల్లతనం బయటపడిందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు శంకుస్థాపన నుంచి నిర్మాణం పొర్తయ్యేవరకు జరిగిన ప్రక్రియనంతా వివరించేందుకు వీలుగా తగినంత సమయం ఇవ్వాలని కమిషన్ కోరనున్నట్లు నిర్ణయించారు. కాగా.. కాళేశ్వరం బ్యారేజీలపై న్యాయ విచారణ జరువుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల తెలిసింది. జూన్ 5న కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈ నెల 21న జస్టిస్ ఘోష్ నోటీసు పంపారు. దానికి స్పందించి హాజరుకావాలా లేదా అన్నదానిపై కేసీఆర్ న్యాయ నిపుణులతోనూ, పార్టీ నాయకులతోనూ చర్చిస్తున్నారు. కమిషన్ ఎదుట హాజరై అభిప్రాయాలను చెప్పడమే మంచిదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యం, తక్కువ సమయంలోనే నిర్మించిన తీరు ఇలా అనేక అంశాలను కమిషన్కు వివరించవచ్చని నాయకులు చేసిన సూచనతో ఏకీభవించిన కేసీఆర్ హాజరుకావాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

# బీజేపీ బీఆర్ఎస్ దోస్తానా

కవిత ఎపిసోడ్పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి షాకింగ్ కామెంట్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్కు దోస్తానా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కవితనే ఈ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి హెచ్చరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి స్పందించారు. శుక్రవారం గాంధీభవన్లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి. మాజీమంత్రి కేటీఆర్కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్గాంధీ సీఎం రేవంతడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్గాంధీని కలిసే చనువు రేవంతడ్డికి ఉందని స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు(కేసీఆర్, కేటీఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి హెచ్చరించారు.

# కేసీఆర్ ఆ ఆధారాలు బయటపెట్టు..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిగాయో. కేసీఆర్ ఆ ఆధారాలను బయట పెట్టాలని కేంద్రమంత్రి కిషన్రెడ్డి సవాల్ చేశారు. ఇది తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని కిషన్రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా కేంద్రమంత్రి కిషన్రెడ్డి స్పందించారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో మీడియాతో చిట్చాట్ చేశారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతుందంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇది డాడీ, డాటర్ సమస్య.. సిస్టర్, బ్రదర్ సమస్య.. ఇది ఒక కుటుంబ సమస్య అని విమర్శించారు. ఆస్తులు, పదవుల పంచాయితీ ఇదని.. వాళ్ల డ్రామాలో తాము భాగస్వామ్యం కాబోమని స్పష్టం చేశారు. బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిగాయో... మాజీ సీఎం కేసీఆర్ ఆ ఆధారాలను బయట పెట్టాలని సవాల్ చేశారు. ఇది తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని అన్నారు. కవిత ఎపిసోడ్పై బీజేపీ నేతలు స్పందించవద్దని కిషన్రెడ్డి ఆదేశించారు.

# రేవంత్ ఆర్మీపై విమర్శలు చేయడం దురదృష్టకరం

బిజెపి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సిందూర్ పై చేసిన వ్యాఖ్యలను బీజేపీ రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె. లక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను శంకిస్తూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ డాక్టర్ కె. లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి పాక్ చేతిలో రాఫెల్ యుద్ధ విమానాలు కోల్పోయాయని, భారత సైన్యాన్ని అవమానించేలా మాట్లాడడం భావ్యమైంది కాదని లక్ష్మణ్ అన్నారు. ఈ వ్యాఖ్యలు దేశ రక్షణ దళాల మనోబలం, దేశ గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఇక అదే సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీపై ఉన్న అక్కసును భారత ఆర్మీ, దేశంపై ప్రదర్శించడం దారుణం అన్నారు.
ప్రధాని మోదీ నేతృత్వంలో భారత సైన్యం ఉగ్రవాదాన్ని కఠినంగా ఎదుర్కొంటున్నదని, ఉరి, పుల్వామా దాడులకు ప్రతిగా పాక్లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసినదని ఆయన గుర్తు చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం దేశ శక్తిని ప్రపంచానికి చూపించినప్పటికీ, తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన అవమానకర వ్యాఖ్యలు సరికాదన్నారు.
దేశ ప్రజలు, రాజకీయ నేతలు ఈ వ్యాఖ్యలను గమనించి స్పందించాలని డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. పాకిస్థాన్ అనుకూలంగా మాట్లాడే కాంగ్రెస్ నాయకుల భాషతీరు దేనికి సంకేతమో స్పష్టం చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం ప్రపంచానికి మన శక్తిని స్పష్టంగా తెలియజేసినప్పటికీ, తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన అవమానకర వ్యాఖ్యలు భారత ఆర్మీని మనోస్థైర్యాన్ని గాయపరిచేలా ఉందని మండిపడ్డారు.

# బీఆర్ఎస్ నిఘా నీడలో కవిత పర్యటన

● బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కవిత పర్యటనకు దూరం
● జాగృతి కార్యకర్తలతో కలిసి మాత్రమే జిల్లాలో కవిత పర్యటన



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటనపై బీఆర్ఎస్ అధిష్టానం పూర్తిస్థాయిలో నిఘా పెట్టింది. పార్టీకి సంబంధించి నేతలు ఎవరెవరు వెళ్తున్నారనే దానిపై ఆరా తీసింది. సొంత మీడియా ప్రతినిధులతో పర్యటన మొత్తాన్ని చిత్రీకరించాలని ఆదేశించింది. న్యూస్ అవసరం లేదని.. కవిత వెంట ఎవరెవరు ఉన్నారో వివరాలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీకి సంబంధించి నాయకులు ఎవరూ కూడా కవిత పర్యటనకు హాజరుకాకుండా ఆమెకు పెద్ద షాకిచ్చారు. కవిత టీజీబీకే అధ్యక్ష హోదాలో ఉన్న సమయంలో ఆమె వెంట తిరిగిన వందలాది మంది కార్మిక నేతలు, బీఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా కవిత పర్యటనవైపు కన్నెత్తి చూడని పరిస్థితి. మర్యాదపూర్వంగానూ నేతలు మొహం చూపలేదు. కేవలం దాసరి ఉష మాత్రమే కాసేపు వచ్చి వెళ్లినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కవిత పర్యటనకు దూరంగా ఉన్నారు. కేవలం జాగృతి కార్యకర్తలతో కలిసి మాత్రమే జిల్లాలో ఎమ్మెల్సీ పర్యటించారు. దీన్ని బట్టి బీఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళితే ఆమె వెంట ఎవరూ వెళ్లరన్న సంకేతం వెలువడినట్లైంది. అంతేకాకుండా మీడియాతో నిర్వహించిన చిట్చాట్లో పార్టీలో పరిణామాలు, తనకు జరిగిన అవమానాల గురించి చెప్పుకొచ్చారు కవిత. గత పదేళ్లుగా క్షోభను అనుభవిస్తున్నానని తెలిపారు. ఆ తరువాత మీడియా ముందుకు వచ్చిన సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రస్తావన లేకుండానే ముగించేశారు. మీడియాతో ఆచితూచీ మాట్లాడారు ఎమ్మెల్సీ. కేవలం ఆపరేషన్ కగార్ గురించి మీడియాతో మాట్లాడుతూ... ఈ ఆపరేషన్ కగార్ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ను తప్పు బట్టడంతో పాటు నంబాల కేశవరావు వంటి మావోయిస్టు నేతల మృతదేహాలను ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అలాగే సరస్వతీ పుష్కరాల్లో స్థానిక ఎంపీ వంశీని అవమానించారని... దీంతో కాంగ్రెస్ పార్టీలో దళిత వ్యతిరేకత బయట పడిందన్నారు. తనను కూడా పుష్కరాలకు ఆహ్వానించలేదని.. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. దళితుడు కాబట్టే డిప్యూటీ సీఎంను యాదాద్రిలో కింద కూర్చొబెట్టారని పేర్కొన్నారు. కేవలం రెండు నిమిషాల్లోనే ఎమ్మెల్సీ కవిత తన మీడియా సమావేశాన్ని ముగించేశారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో కుర్చీలు వెలవెల

● నిరుద్యోగాన్ని నిర్మూలించి, ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయాలి ● రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కొత్త కార్యాలయాల ఏర్పాటు
● కొత్త జిల్లాలకు - ఇతర ఆఫీసులకు అదనపు పోస్టులు సృష్టించి కొత్త నోటిఫికేషన్లు వేయాలి
● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు రోజు రోజుకు పెరిగిపోతున్నారని, ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, ఎట్టల్, రాము, జె అనంతయ్య, వేముల రామకృష్ణ, మోతీలాల్ నాయక్, రాజేందర్. పళ్ళ సతీష్, మోదీ రాందేవ్. నిమ్మల వీరన్న, బాలయ్య, జనార్దన్, నందా గోపాల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 6 సంవత్సరాల క్రితం కొత్తగా 23 జిల్లాలు ఇతర ఆఫీసులో పెద్ద ఎత్తున సృష్టించి మంజూరు చేశారు కానీ వీటికి ఇంత వరకు పోస్టులు సృష్టిచే మంజూరు చేయలేదు. కేవలం పాత పోస్టులతోనే సర్దుబాటు చేశారు. దీని మూలంగా ఏ ప్రభుత్వ ఆఫీసులలో సరిపోను లేదు. ఆఫీసర్ స్థాయి పోస్టులలో ఒక్కొక్క ఆఫీసర్ కు 3,4 ఆఫీసులను ఇంచార్జీలను పెట్టి సర్దుతున్నారు. కావున ప్రభుత్వ యంత్రాంగం సమర్ధవంతంగా సాగాలంటి ఇన్చార్జిలతో పూర్తిస్థాయి అధికారులను నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కావున కొత్త నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 6 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, అలాగే పెద్ద యెత్తున తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 డీఎస్పీ ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు పోస్టులు మంజూరు చేయలేదు. వీటికి పోస్టులు వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కిందాలి. వాటిలో గ్రూప్–150 శాతం, గ్రూప్–2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి. ఒక దఫా గ్రూప్ 1–2–3–4 మరియు టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేస్తున్నందున మెరిట్ అభ్యర్థులు ఈ పోస్టులన్నింటికీ సిలెక్ట్ అవుతారు. ఒక అభ్యర్థి అన్ని రకాల 6–7 కేటగిరీల పోస్టులకు ఒకేసారి సెలెక్ట్ అయితే ఆ అభ్యర్థి ఒకే పోస్టుల ఎంపిక చేసుకుంటారు. మిగతా 5–6 రకాల పోస్టులు మిగిలిపోతాయి. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం ఇతర అభ్యర్థులకు రాకుండా పోతాయి. ఎందుకంటే వెయిటింగ్ లిస్టు పద్ధతి లేదు. ఆప్షన్ పద్ధతి లేదు. అందుకే ఆప్షన్ పద్ధతి మరియు వెయిటింగ్ లిస్టు కాల పరిమితి ప్రవేశపెట్టి పోస్టుల భర్తీ చేస్తే అందరికీ అవకాశం వస్తుంది. పోస్టులు మిగిలిపోకుండా భర్తీ అవుతాయి. అలాగే టీచర్ పోస్టుల ఈ విషయంలో ప్రభుత్వ పాఠశాలల పోస్టులు, ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ గురుకుల పాఠశాల పోస్టులు, ఆదర్శ పాఠశాల పోస్టులు కూడా వేరువేరుగా జరపడంతో మెరిట్ అభ్యర్థులు ఈ మూడు నాలుగు రకాల యాజమాన్యాల పాఠశాలలో మెరిట్ ఉన్న ఒకే అభ్యర్థి సెలెక్ట్ అవుతాడు. ఒకే యాజమాన్యం పాఠశాల లో జాయిన్ అవుతారు. సెలెక్ట్ అయిన మిగతా మూడు వృథా అవుతాయి. అందుకే ఆప్షన్ పద్ధతి పెట్టడం, వెయిటింగ్ లిస్ట్ పెట్టడం, అన్ని ఫలితాలు ఒకేసారి ప్రకటించడం లాంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సుచిస్తున్నాము. ముఖ్యమంత్రి 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకుందని చెప్పడాన్ని హర్షించదగ విషయం. ప్రస్తుతం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొందరు డైరెక్ట్ రికట్ మెంట్ కోటా క్రింద భర్తీ చేయవలిసిన గ్రూప్–1.2.3. 4 సర్వీస్ ఉద్యోగాలను సరిగ్గా పూర్తి స్థాయిలో లెక్కింది– గణన చేసి భర్తీ చేయడానికి ప్రతిపాదనలు పంప లేదు. ఎదో నామమాత్రంగా లెక్కించి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికి అన్ని శాఖలలో అడ్ వాక్ ప్రమోషన్ల పేరుమీద భర్తీ చేశారు. కొందరు ఉన్నతాదికారులు డైరెక్టు రికట్ మెంట్ లెక్కించడంలో అన్యాయం చేస్తున్నారు. డైరెక్టు రికట్ మెంట్ కోటా పోస్టులను ప్రమోషన్ల క్రింద భర్తీ చేశారు. కొత్త తరాన్ని యువతరాన్ని డైరక్టు రికట్ మెంట్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలోకి తీసుకువస్తి సమర్ధవంతమైన, అవినీతికి తావులేని పాలన లభిస్తుంది. యువత శక్తి–యుక్తులు సమాజాభివృద్ధికి ఉపయోగించ వచ్చును, యువతను పాలనిరంగం లోకి తీసుకువన్ ఉద్సాహంలో, అంకిత భావంతో నిజాయితీగా పని చేస్తారు. అందుకోసం వెంటనే ఉద్యోగాల ఖాళీలపై సమీక్ష నిర్వహించి, నోటిఫికేషన్లు జారీ చేయాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

# మెర్సీ కిల్లింగ్ సినిమాలో నటించిన బేబి హారిక




తెలంగాణ ప్రభుత్వం తెలుగు చిత్ర పరిశ్రమకు అందిస్తున్న ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డ్స్ లో మెర్సీ కిల్లింగ్‌లో నటించిన బేబి హారిక ఉత్తమ చైల్డ్ ఆర్టిస్టులుగా గద్దర్ అవార్డ్స్‌కు ఎంపికయ్యారు. సాయి సిద్ధార్ద మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కిన సినిమా "మెర్సీ కిల్లింగ్" సాయికుమార్, పార్వతీశం, ఐశ్వర్య, బేబి హారిక ప్రధాన పాత్రల్లో సిద్ధార్ద్ హరి యల, మాధవి తాలబత్తుల నిర్మించిన ఈ సినిమాకు శ్రీమతి వేదుల బాల కామేశ్వరి సమర్పించారు. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాకు జి.అమర్ సినిమాటోగ్రాఫి అందించగా ఎం. ఎల్.రాజా సంగీతం సమకూర్చారు. భారత రాజ్యాం గంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రం మెర్సీ కిల్లింగ్. స్వేచ్ఛ అనే అనాథ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ ప్రారంభం అవుతుంది. గత ఏడాది ఏప్రిల్ 12న థియేటర్స్‌లో విడుదలై మంచి విజయం సాధించింది. ఎమోషనల్ కథ కథ నాలను సమాజంలో జరిగే కొన్ని సంఘటనలను తీసు కొని చేసిన మెర్సి కిల్లింగ్ సినిమా ప్రస్తుతం అహలో స్ట్రీమింగ్ అవుతోంది.

# షష్టిపూర్తితో మా అర్చనమ్మకి మూడో సారి జాతీయ అవార్డు వస్తుంది

జాతీయ ఉత్తమ నటిగా రెండు సార్లు అవార్డు అందుకు న్నారు ప్రముఖ నటి అర్చన. అలాంటి గొప్ప నటి అయిన అర్చన, నటికిరీటి డా.రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'షష్టిపూర్తి'. ఈ చిత్రంలో రూపే శ్, ఆకాంక్ష సింగ్‌లు కీలక పాత్రలను పోషించారు. పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ నిర్మించిన ఈ 'షష్టిపూర్తి' మే 30న విడుదల కానుంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ ఆడియెన్స్‌లో అంచనాల్ని పెంచేసింది. ఇంటర్వ్యూలకు, మీడియాకు దూరంగా ఉండే నటి అర్చనను 'షష్టిపూర్తి' కోసం పాటల రచయిత చైతన్య ప్రసాద్



ప్రత్యే కంగా ఇంటర్వ్యూ చేశారు. 'షష్టిపూర్తి' గురించి నటి అర్చన చెప్పిన విశేషాలివే..

చైతన్య ప్రసాద్ : మీరు ఇన్ని భాషల్లో నటించారు? అసలు మీ మాతృభాష ఏంటి? మీరు ఎక్కడి నుంచి వచ్చారు?

అర్చన : నేను ఇంత వరకు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళీ, హిందీ, ఇంగ్లీష్, ఒరియా భాషల్లో నటించాను. నేను ఏ భాషకు చెందిన వ్యక్తిని అనేది చాలా మందికి అనుమానం. మా అమ్మ గారిది తెలుగు. కానీ నా చిన్నప్పుడే చెన్నైకి షిఫ్ట్ అయ్యాం. అందుకే తమిళ్ కల్చర్‌కు అలవాటు అయ్యాం. కానీ అమ్మ వల్ల తెలుగు బాగా వచ్చింది.

చైతన్య ప్రసాద్ : మీరు చిన్న వయసులోనే సినిమాల్లోకి వచ్చారు. మీ బాల్యం ఎలా గడిచింది?

అర్చన : నేను ఒక మంచి డ్యాన్సర్ అవ్వాలని అనుకున్నాను. నటి అవ్వాలనే ఆలోచన లేదు. క్లాసికల్ డ్యాన్స్ నేర్చుకున్నాను. కథక్, భరతనాట్యం, కూచిపూడి వంటి వాటిల్లో ప్రావిణ్యం ఉంది. చిన్నప్పటి నుంచి నాకు డ్యాన్స్ అంటే ప్రాణం. అమ్మాయి కళ్లు, పళ్లు బాగున్నాయి నటిస్తే బాగుంటుందని నన్ను ఇటు వైపు తోశారు. నాజర్, నేను విలియమ్ గ్రేస్ ఫిల్మ్ ఇన్ స్టిట్యూట్‌లో క్లాస్ మేట్స్. ఆయనే మా ఇద్దరినీ బాలు మహేంద్ర గారి దగ్గరకు తీసుకెళ్లారు. తెలుగులో నన్ను దాసరి నారాయణ గారు ఓ చిన్న పాత్రతో పరిచయం చేశారు. 'నిరీక్షణ' అనేది తెలుగులో హీరోయిన్‌గా నా మొదటి చిత్రం.

చైతన్య ప్రసాద్ : 'నిరీక్షణ' సినిమాను ఎన్ని సార్లు చూశామో కూడా గుర్తు లేదండి?

అర్చన : 'నిరీక్షణ' సినిమా నాకు చాలా ప్రత్యేకం. ఆ మూవీని బాలు మహేంద్ర మొదటగా మలయాళంలో తీశారు. అక్కడ మమ్ముట్టి, శోభన చేశారు. తెలుగులోకి వచ్చే సరికి ఓ ట్రైబల్ అమ్మాయిలా కనిపించే ఓ డస్కీ స్కిన్ అమ్మాయి కావాలని అన్నారు. అప్పట్లో బ్లౌజ్ లేకుండా నటించడం అనేది మామూలు విషయం కాదు. అయినా ఎక్కడా వల్గారిటీ (అసభ్యత) లేకుండా ఎంతో పవిత్రంగా చూపించారు. 'నిరీక్షణ'లో అదే నాకు నచ్చిన అంశం. ఆ పాత్రను చేయడానికి నేను ఎప్పుడూ భయపడలేదు. పాత్రలోని పవిత్రతను మాత్రమే నేను చూశాను.

చైతన్య ప్రసాద్ : ఎక్కువగా పాత్రకు ప్రాధాన్యమున్న చిత్రాలు, అవార్డ్ విన్నింగ్ సినిమాల్లోనే నటించారు కదా?

అర్చన : నా కెరీర్‌లో నేను మహా అంటే ఓ ముప్పై సినిమాలు చేసి ఉంటాను. కానీ ఇప్పటికీ నన్ను ఆడియెన్స్ గుర్తు పెట్టుకుంటున్నారు. నేను ఎప్పుడూ కూడా పాత్రకు ప్రాధాన్యం, సహజంగా ఉండే కారెక్టర్‌లను ఎంచుకుంటూ వచ్చాను. నేను ఒక స్టార్‌లా కాకుండా.. పక్కింటి అమ్మాయిలానే కనిపించేందుకు ఇష్టపడతాను. అందుకే నాకు అలాంటి నేచురల్ రోల్స్ వచ్చాయి. అందుకే తమిళంలో 'వీడు', తెలుగులో 'దాసి' చిత్రాలకు జాతీయ స్థాయిలో ఉత్తమ నటిగా అవార్డులు వచ్చాయి. నేను అం దరి ఇంట్లో ఓ ఫ్యామిలీ మెంబర్‌లా మారిపోయాను. గ్లామ ర్‌తో కాకుండా లుక్స్, నటనతో అందరినీ ఆకట్టుకోగలిగాను..

# గద్దర్ అవార్డ్స్ లో సత్తా చాటిన ఆహా ఓటీటీ మూవీస్

తెలంగాణ ప్రభుత్వం తెలుగు చిత్ర పరిశ్రమకు అందిస్తున్న ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డ్స్‌లో ఆహా ఓటీటీ మూవీస్ సత్తా చాటాయి. పలు మేజర్ కేటగిరీల్లో ఆహా మూవీస్ అవార్డ్స్ గెల్చుకున్నాయి. సెకండ్ బెస్ట్ ఫిలింగా పొట్టేల్, బెస్ట్ చిల్డ్రన్ ఫిలింగా డైరెక్టర్‌గా గద్దర్ అవార్డ్స్ గెల్చుకున్నారు. 35 ఇది చిన్న కథ కాదులో నటించిన మాస్టర్ అరుణ్ దేవ్ పోతుల, మెర్సీ కిల్లింగ్‌లో నటించిన బేబి హారిక ఉత్తమ చైల్డ్ ఆర్టిస్టులుగా గద్దర్ అవార్డ్స్‌కు ఎంపికయ్యారు. రాజు యాదవ్ సినిమాకు బెస్ట్ లిరిసిస్ట్‌గా




35 ఇది చిన్న కథ కాదు అవార్డ్స్ దక్కించుకున్నాయి. 35 ఇది చిన్న కథ కాదు మూవీలో నటనకు నివేదా థామస్‌కు బెస్ట్ హీరోయిన్‌గా, అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రంలో నటనకు ఉత్తమ సహాయ నటిగా శరణ్య ప్రదీప్, రజాకార్ మూవీకి మంచి సంగీతాన్ని అందించిన భీమ్స్ బెస్ట్ మ్యూజిక్ చంద్రబోస్, రజాకార్ మూవీకి బెస్ట్ మేక ప్ ఆర్టిస్ట్‌గా నల్ల శ్రీను గద్దర్ అవార్డ్స్ దక్కించుకున్నారు. పొట్టేల్ మూవీలో నటనకు అనన్య నాగళ్ల, రాజు యాదవ్ మూవీకి నిర్మాతలుగా ప్రశాంత్ రెడ్డి, రాజేశ్ కల్లేపల్లి స్పెషల్ జ్యూరీ అవార్డ్స్ గెల్చుకున్నారు.

# హీరోలందరి టార్గెట్ 'జూన్'

సినిమా రిలీజ్ ల విషయంలో సన్నివేశం ఎలా ఉంటుందంటే? అయితే అతి వృష్టి లేకపోతే అనావృష్టి అన్నట్లే కనిపిస్తుంది. రిలీజ్ అయితే అన్ని సినిమాలు ఒకే సారి రిలీజ్ అవుతాయి. లేదంటే రిలీజ్ లు లేక థియేటర్లన్నీ వెలవెలబోతుంటాయి. ఇప్పటివరకూ థియేటర్ వెళ్లి చూద్దామంటే ఒక్క సరైన సినిమా కూడా కనిపించలేదు. రిలీజ్ లు అన్ని కూడా జూన్ లోనే ఉన్నాయి. సినిమా సినిమా కి వారం గ్యాప్ ఉన్నా? నెలంతా సినిమాలు ఉండటం అన్నది చాలా వరకూ నష్టంగానే ఉంటుంది. రిలీజ్ అనంతరం పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే జనాలంతా కుదిరిన రోజు సినిమా కు వెళ్లే అవకాశం ఉంటుంది. అదే అన్ని సినిమాలు హిట్ టాక్ తెచ్చుకుంటే? ఆ తర్వాత థియేటర్లు సర్దుబాటు కాక ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తలెత్తుంటాయి. హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాలకు కలెక్షన్లు తక్కువగా ఉంటున్నాయి అంటే కారణం పోటీ ఉండటం...థియేటర్లు సవ్యంగా సర్దుబాటు కాకపోవడంతోనే అన్నది తెలిసిందే. మహేష్ 'ఖలేజా' కూడా రీరిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు టికెట్లు బాగానే బుక్ అవుతున్నాయి. 'థగ్ లైఫ్' జూన్ 5న భారీ అంచనా ల మధ్య రిలీజ్ అవుతుంది. వారం రోజుల్లోనే 12న 'హరిహరవీరమల్లు' రిలీజ్ అవుతుంది. ఇది రిలీజ్ అయిందంటే 'థగ్ లైఫ్' కి థియేటర్లు తగ్గిపోతాయి. ఆ ప్రభావం 'భైరవం' పై కూడా పడుతుంది. ఈ రెండు సినిమాలకు పాజిటివ్ టాక్ వచ్చినా వీరమల్లు కారణంగా కొన్ని మేజర్ థియేటర్లు కోల్పోవల్సి వస్తుంది. అటుపై మరో వారంలో జూన్ 20న 'కుభేర' రిలీజ్ అవుతుంది. అప్పుడు పరిస్థితి మరింత జఠిలంగా మారుతుంది. ఈసినిమా కూడా భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. అప్పుడు వీరమల్లు కూడా లైన్ క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఆపైవారం అంటే జూన్ 27న మంచు విష్ణు 'కన్నప్ప' పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. ఇలా జూన్ లో వరుసగా రిలీజ్ లు ఉండటంతో? థియేటర్ల సర్దుబాటు ఎలా జరుగుతంది? అన్నది ఆసక్తికరంగా మారింది.




# 'థగ్ లైఫ్' ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి తీసిన సినిమా- హీరో కమల్ హాసన్

ఈ సంవత్సరం భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో "థగ్ లైఫ్" ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హై-ఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్



నేషనల్ వైడ్ గా సెన్సేషన క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు 'థగ్ లైఫ్' భారీగా విడుదల చేయబోతోంది. మేకర్స్ వైజాగ్ లో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ.. వైజాగ్ ప్రజలు నన్ను ఎంతగానో దగ్గరకి తీసుకున్నారు,. 21 ఏళ్ల వయసులో ఇక్కడికి వచ్చాను. అప్పటికి నా మొహం కూడా ఎవరికి తెలీదు. షూటింగ్ చాలా సాఫీగా జరిగింది. సినిమా రిలీజ్ అయిన తర్వాత ఎక్కడ కూడా నడవలేని ఫ్యాన్ బేస్ ని 'మరో చరిత్ర' అనే చిత్రం ఇచ్చింది. తర్వాత ఏక్ తుజే కేలియే సినిమా చేసినప్పుడు కూడా తెలుగు ప్రేక్షకులు మన కుర్రాడు హిందీకి వెళ్లి కొట్టాడురా అని అభినందించారు. అలాంటి వైజాగ్లో సాగర సంగమం, ఏక్ తుజే కేలియే శుభసంకల్పం సినిమాలు చేశాను. ఇది నాకు సొంత ఇల్లు లాంటిది. మంచి ఆర్ట్ ఎక్కడ కనిపించినా దానికి నేను సెల్యూట్ చేస్తాను. అలాగే నేర్చుకున్నాను. నేను కొన్ని బ్యాడ్ ఫిలిమ్స్ చేశాను. అయితే నా బ్యాడ్ ఫిలిమ్స్ మర్చిపోయి కేవలం మంచి సినిమాలనే గుర్తుపెట్టుకున్నా. రుణపడి ఉంటాను... మనస్ఫూర్తిగా మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మంచి సినిమాలు మీకు అందించడం నా బాధ్యత. నేను 15 తెలుగు సినిమాలు చేస్తే అందులో 13 విజయవంతమైన చిత్రాలుగా నిలిచాయి. అది విజయాల్ని మీరే ఇచ్చారు. ఫ్లాప్స్ మాత్రమే నేను ఇచ్చాను. ఇది నిజం. ప్రేక్షకుల రుణం తీర్చుకోవడానికి "థగ్ లైఫ్" సినిమా మీకు అందిస్తున్నాను. ఒక కళాకారుడు చేసే పని ఇదే ఇది. చాలా గ్రేట్ ఫిలిం ఇది. శింబు బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చారు. నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో కనిపించారు. అభిరామి గారు అద్భుతమైనటువంటి నటన కనబరిచారు. నాజర్ గారితో నాది వెరీ లాంగ్ జర్నీ. ఆయన లాంటి నటుడు దొరకడం చాలా కష్టం. త్రిష పెర్ఫార్మెన్స్ ని చాలా ఎంజాయ్ చేస్తారు. చాలా గొప్ప సినిమా చేశామని మేము నమ్ముతున్నాం. జూన్ 5న మేము అనుకున్నది కరెక్టా లేదా అనేది మీరు సినిమా చూసి చెప్పాలి. ఈ సినిమాకి మీరు ఇచ్చే రియాక్షన్ కోసం ఎదురుచూస్తున్నాను. జూన్ 5న అందరం థియేటర్స్ లో కలుద్దాం'అన్నారు.

# దీపికకు తమన్నా సపోర్ట్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె పేరు కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ట్రెండింగ్ లో ఉన్న విషయం తెలిసిందే. అందుకు కారణం స్పిరిట్ మూవీ. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ లో రూపొందుతున్న మూవీలో దీపికా పదుకొణె హీరోయిన్ గా మేకర్స్ అనుకున్నారు. కానీ ఆ తర్వాత ఆమెను తప్పించి క్రేజీ బ్యూటీ త్రిప్తి డిమ్రీని సెలెక్ట్ చేశారు. అదే సమయంలో సందీప్ వంగా పెట్టిన పోస్ట్ ఒక్కసారిగా వైరల్ గా మారింది. తాను ఓ నటికి వంద శాతం నమ్మకంతో కథ చెప్పానని, కానీ దాన్ని లీక్ చేయాలని చూశారని ఆరోపించారు.





ఏం చేసుకున్నా పర్లేదు.. మొత్తం లీక్ చేసుకోండని మండి పడ్డారు. ఇదేనా ఫెమినిజ మంటూ ఫైర్ అయ్యారు. దీంతో దీపికను ఉద్దేశించే సందీప్ అలా పోస్ట్ చేశారని ఫిక్స్ అయ్యారు. అదే సమయంలో దీపికకు చెందిన పాత వీడియోను ఇటీవల ఓ అభిమాని షేర్ చేయగా, అందులో ఆమె ఓవర్ టైమ్ పనిచేయడం, ప్రపంచంలో ఉన్న లింగ అసమానత సహా మరికొన్ని విషయాల గురించి ఆమె మాట్లాడారు. ఆ పోస్ట్ కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా లైక్ కొట్టారు. ఆ విషయం వైరల్ అయ్యేలా సదరు దీపిక ఫ్యాన్ స్క్రీన్ షాట్ తీసి షేర్ చేశారు. ఇంకేముంది.. దీపికకు తమన్నా సపోర్ట్ చేస్తున్నారని జోరుగా ప్రచారం సాగింది. అనేక కథనాలు కూడా కనిపించాయి. దీంతో ఇప్పుడు తమన్నా ఆ విషయంపై రెస్పాండ్ అయ్యి క్లారిటీ ఇచ్చారు. తనకు తానుగా పోస్టులను ఇన్ స్టాగ్రామ్ ఎలా లైక్ చేస్తుందో చెబితే బాగుంటుందని తమన్నా అభిప్రాయపడ్డారు. ఎందుకంటే ఆ విషయం తెలియని కొందరు ఏకంగా పెద్ద న్యూస్ లాగా ప్రచారం చేశారని మండిపడ్డారు. కానీ తాను పూర్తి చేయాల్సిన పలు వర్క్స్ ఉన్నాయని చెప్పారు. దీంతో కావాలని లైక్ చేయలేదని పరోక్షంగా స్పష్టం చేశారు. ఇక తమన్నా సినిమాల విషయానికొస్తే.. వచ్చిన అవకాశాన్ని అందుకుంటూ దుసుకుపోతున్నారు. బాలీవుడ్ రైడ్ సీక్వెల్ లో స్పెషల్ సాంగ్ తో సందడి చేయనున్నారు. రేంజర్ మూవీలో యాక్ట్ చేస్తున్నారు. అమెజాన్ ప్రైమ్ వీడియో ఒరిజినల్ డయరింగ్ పార్టనర్స్ లో కనిపించనున్నారు. వీటితోపాటు మరిన్ని సినిమాలు, స్పెషల్ సాంగ్స్ ను చేస్తున్నారు అమ్మడు.

# 'రాజాసాబ్' టీజర్ డేట్ ఫిక్స్

ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'రాజాసాబ్' అప్ డేట్ విషయంలో ఎదురు చూసి చూసి అభిమానులు కూడా నీరసించిపోయారు. ఏప్రిల్ లో రిలీజ్ అవుతుందన్న చిత్రం రిలీజ్ కాకపో వడంతో? ఆ సినిమా గురించి మళ్లీ పెద్దగా డిస్కషన్ కూడా జరగలేదు. రిలీజ్ అయిన ప్పుడే చూసుకుందాం అన్న ధోరణిలో



అభిమానులంతా సైలెంట్ అయిపోయారు. చివరికి సన్నివేశం రాజుగారు అన్నట్లు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ అయినప్పుడే అవుతుందులే అన్నట్లు మారిపోయింది. అప్పటి నుంచి సినిమా గురించి సోషల్ మీడియాలో కథనాలకు ఫుల్ స్టాప్ పడింది. చివరికి ఈ చిత్రం ఈ ఏడాది కూడా రిలీజ్ కాదని వచ్చే ఏడాదే రిలీజ్ అంటూ కొత్త కథనాలు మొదలయ్యాయి. తాజాగా 'రాజాసాబ్' అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ఈ సినిమా టీజర్ జూన్ 6న రిలీజ్ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో టీజర్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి అభిమానుల్లో మొదలవ్వడం ఖాయం. మరి ఈ టీజర్ మారుతి ఎలా సిద్ధం చేస్తున్నాడు? అన్నది చూడాలి. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే ప్రభాస్ లుక్...కొన్ని గ్లింప్స్ రిలీజ్ అయ్యాయి. వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. మారుతి కంటెంట్ పై వాటితోనే బజ్ తీసుకొచ్చాడు. కానీ సినిమా డిలే అయ్యే సరికి ఆ బజ్ కూడా తగ్గిపోతుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయిందా? లేదా? అన్నది కూడా సరైన క్లారిటీ లేదు. మేకర్స్ దీనిపై కూడా ఎలాంటి వివరణ ఇవ్వలేదు. రిలీజ్ కు కారణం పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యమంటూ మరో కారణం కూడా తెరపైకి వస్తుంది. దీంతో ఏది నిజమో? ఏది అబద్ధమో అర్దం కానీ సన్నివేశం ఏర్పడుతుంది. మరి టీజర్ రిలీజ్‌తో నైనా సినిమాకి సంబంధించి పూర్తి అప్డేట్ ఇస్తారా? అన్నది చూడాలి.

# గద్దర్ అవార్డుల్లో సత్తా చాటిన 'కమిటీ కుర్రోళ్లు'



నటి, నిర్మాత నిహారిక కొణిదెలకు సినిమా పట్ల ఉండే అభిరుచి అందరికీ తెలిసిందే. నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' సినిమా ఆగస్టు 9, 2024న విడుదలై మంచి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. థియేటర్, ఓటీటీ ఇలా అన్ని చోట్లా 'కమిటీ కుర్రోళ్లు' చిత్రానికి మంచి ఆదరణ లభించింది. తాజాగా ఈ చిత్రం మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. తెలంగాణ ప్రభుత్వం ఈరోజు ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో రెండు ప్రతిష్టాత్మకమైన అవార్డులను గెల్చుకుంది. 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు వచ్చింది. అంతే కాకుండా దర్శకుడు యధు వంశీ ఉత్తమ తొలి దర్శకుడి అవార్డును కూడా అందుకున్నారు. 14 ఏళ్ల తరువాత తెలంగాణ ప్రభుత్వం ఇలా రాష్ట్ర అవార్డుల్ని ప్రకటించింది. గద్దర్ పేరిట ఇవ్వనున్న ఈ అవార్డుల్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

అంతా కొత్త వారితో ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా నిహారి కొణిదెల 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాను అద్భుతంగా నిర్మించారు. నిర్మాణం పట్ల, సినిమా పట్ల ఆమె అంకితభావాన్ని ఈ చిత్రం చాటి చెప్పింది. ఈ చిత్రం ఆమె కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచింది. ఇలా తన చిత్రం రెండు రాష్ట్ర అవార్డుల్ని సాధించడంతో నిహారిక కొణిదెల సంతోషాన్ని వ్యక్తం చేశారు. నిహారిక మాట్లాడుతూ .. 'మా చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు' గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024లో రెండు అవార్డులను గెలుచుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. మా సినిమాను గుర్తించినందుకు గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, మొత్తం జ్యూరీకి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. అలాగే మిగతా విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు' అని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.